నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శుక్రవారం | జులై 12, 2024 | www.navatelangana.com

మురికి కుంటగా మారిన రాఘవపూర్ రోడ్డు



నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలోని రాఘవపూర్ గ్రామ పంచాయతీలో మెయిన్ రోడ్డు పైనే ఊరివాడ మురుగు నీరు ఒకే చోట రోడ్డుపైనే కేంద్రీకృతమై కుంటలాగ నిండి ఉండడంతో చాలా ఇబ్బంది పడుతున్నామని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది బైకుల పైన వచ్చేవాళ్లు ఫ్యామిలీతో సహా ఆ నీటిలో పడిపోయారు. అందులో చిన్న పసిపాప కూడా కింద పడిపోయింది. అలాగే అక్కడ చుట్టుపక్కల ఉన్న ఇంటి వాళ్లకు చాలా దుర్వాసన రావడంతో ఇబ్బంది పడుతున్న పరిస్థితి. ఈ మురికి నీరు నిల్వ ఉంటే అనేక వ్యాధులు వాటిల్లే ప్రమాదం ఉందని గ్రామస్తులు మాజీ వార్డ్ మెంబర్ జహంగీర్ , మెకానిక్ మహేష్ అభిప్రాయం వ్యక్తం చేశారు. అధికారులకు తెలియజేసిన కూడా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా పంచాయతీ సెక్రెటరీ , స్పెషల్ ఆఫీసర్ చొరవ తీసుకొని ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతున్నారు.

ముమ్మరంగా డబుల్ బీటీరోడ్డు పనులు



నవ తెలంగాణ - బాలానగర్

ఎన్నో రోజులుగా డబల్ రోడ్డు కోసం వేచి చూస్తున్న ప్రజలకు ప్రయాణికులకు ఊరట కలిగింది. బాలానగర్ మండల జాతీయ రహదారి నుండి జడ్చర్ల మండలం గంగాపూర్ వరకు 58 కోట్ల రూపాయల వ్యయం చేసే బీటీ రోడ్డుకు గ్రీన్ సిగ్నల్ కావడంతో జడ్చర్ల శాసన సభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి నిధులు మంజూరు చేయడంతో బాలానగర్ మండలం నుండి రోడ్డు ఇరుపక్కల చెట్లను తొలగించే కార్యక్రమం ప్రారంభించారు. గౌతపూర్గో, బోడ జానంపేట, పెద్ద రేవెల్లి, చిన్న రేవెల్లి, తిరుమలగిరి మీదుగా పెద్ద ఆదిరాల, చిన్నాదిరాళ్ల, కొండెడు, జడ్చర్ల మండలం గంగాపూర్ వరకు మంజూరైంది. గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నిధులు మంజూరు చేయగా నిలిచి పోవడంతో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి నిధులు మంజూరు చేయగా రోడ్డు పనులు ముమ్మారంగా కొనసాగుతున్నాయి. కల్వర్టులు పనులు చురుగ్గా జరుగుతూ జరుగుతున్నాయి.

స్థానిక సమస్యల పరిష్కరించే ..
వినూత్న ఆవిష్కరణలు

- కలెక్టర్ విజయేందిర బోయి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ప్రత్యేక ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటా ఇన్నోవేటర్ సెల్ ఏర్పాటు చేసిందని, గృహిణి నుంచి పాఠశాలలు, కళాశాలల స్థాయి విద్యార్థులు, విద్యావేత్తలు, వ్యవసాయదారులు ఎవరైనా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనవచ్చని కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంకు సంబంధించిన పోస్టర్‌లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సమస్యలను పరిష్కరించే వినూత్న ఆవిష్కరణలు పంపించే అవకాశం ఇంటింటా ఇన్నోవేటర్ కల్పిస్తుందని తెలిపారు.వినూత్న ఆవిష్కరణలు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ 3 ఆగస్టు 2024 అన్నారు. ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఇంటింటా ఇన్నోవేటర్ సెల్ ఏర్పాటు చేసిందని,గృహిణి నుంచి పాఠశాలలు, కళ్లాశాలలు స్థాయి విద్యార్థులు , విద్యావేతలు , వ్యవసాయ దారులు ఇలా ఎవ్వరైన ఇందులో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ చంద్ర శేఖర్,జిల్లా సైన్స్ అధికారి బిజ్జ శ్రీనివాసులు,ఇంటింటా ఇన్నోవేటర్ జిల్లా సమన్వయ కర్త లాస్య, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు ..
రిటైర్మెంట్ బెనిఫిట్ చెల్లించాలి : సీఐటీయూ

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం నవబ్‌పేట మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా అంగన్వాడీ టీచర్లు హెల్పర్లకు 65 సంవత్సరాలు ఉన్న వారిని బలవంతంగా ఇంటికి పంపుతున్న ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆరో తారీకు నుంచి జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా నవాబ్‌పేటలో గురువారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. దీనికి ముఖ్య అతిథిగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి హాజరై ప్రసంగిస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్‌కు రెండు లక్షలు, ఆయాలకు లక్ష ఇస్తామని వాగ్దానం చేసిందని, ప్రభుత్వం మారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బెనిఫిట్స్ ఇవ్వకుండానే ఇంటికి పంపడం పట్ల తీవ్రంగా ఖండించారు. గత ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారంగా టీచర్ కూడా రెండు లక్షలు హెల్పర్‌కు లక్ష ఇచ్చిన తర్వాతనే రిటైర్మెంట్ చేయాలని డిమాండ్ చేశారు. గత 40 సంవత్సరాలుగా ప్రభుత్వం వారితో అనేక రకాల సేవలు చేసుకొని గ్రామాలు పట్టణాల్లో మహిళల ఆరోగ్యం చిన్న పిల్లల పోషకాహారం రక్తహీనత , కిషోర్ బాలికల బరువు తదితర ప్రభుత్వ పథకాల్లో క్రియా శీలకంగా పని చేయించుకున్నారని అన్నారు. వారికి తక్షణమే జీతంలో చివరి నెలలో సగం వేతనంపెన్షన్‌గా ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షల టీచర్‌కు ఆయాకు లక్ష చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. నిరాహార దీక్షలో సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సత్యమ్మ , బాలమణి, పార్వతమ్మ, అనసూయ , అంజమ్మ , జానమ్మ , అడివమ్మా , వెంకటమ్మ , రాంబాయి తదితరులు దీక్షలో కూర్చున్నారు.

వారంలో రెండు రోజులు..
కుటుంబాన్ని నియంత్రణ ఆపరేషన్‌లు

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జనాభా నియంత్రణలో భాగంగా ఐక్యరాజ్యసమితి ఆదేశాల సూత్రం ప్రకారం వారంలో 2 రోజులపాటు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ తెలిపారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా గురువారం పాత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ విచ్చేసి జెండా ఊపీ ర్యాలీ ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 1989లో మొట్టమొదట జూలై 11ను ప్రపంచ జనాభా దినోత్సవంగా ప్రకటించారని తెలిపారు. అప్పటినుంచి అన్ని దేశాలలో జనాభా పెరుగుదలను అరికట్టడానికి కావలసిన ప్రణాళికలు రూపొందించి అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం " సరైన సమయంలో గర్భధారణ , గర్భంల మధ్య అంతరం తల్లి బిడ్డలకు క్షేమదాయకం " అనే నినాదాన్ని తీసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు ప్రతి మంగళవారం , శుక్రవారం పీపీ యూనిట్ మహబూబ్ నగర్ జరుగుతాయని డాక్టర్ భాస్కర్ నాయక్, డాక్టర్ రఫీక్ శస్త్ర చికిత్సలు చేస్తారని తెలిపారు. తాత్కాలిక పద్ధతుల్లో అంతరా ఇంజక్షన్లు వాడుకోవాలని, వీటిపై ప్రజలకు అవగాహన కల్పిం చాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో కుటుంబ నియంత్రణ కార్యక్రమానికి సంబంధించిన విశిష్ట సేవలు అందించిన ఉద్యోగస్తులకి అవార్డ్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఒకటే అమ్మాయికి ఆపరేషన్ చేయించుకున్న వాళ్ళకి ఇద్దరు పిల్లలకు ఆపరేషన్ చేసుకున్న వాళ్లకి అంతర ఇంజక్షన్ వాడుతున్న వారికి ప్రోత్సాహంగా వెయ్యి రూపాయల నగదు పారితోషికం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ బాస్కర్ నాయక్, డాక్టర్ శశికాంత్ డాక్టర్ సంధ్య కిరణ్మయి, డా. తిరుపతిరావు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మైనార్టీ అభ్యర్థులకు గ్రూప్స్ మెయిన్స్ శిక్షణ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లాలోని మైనార్టీ నిరుద్యోగ అభ్యర్థులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 19వ తేదీ లోపు తెలంగాణ మైనార్టీ సంక్షేమ స్టడీ సర్కిల్ హైదరాబాదులో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాదులోని ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆషాడంలో బోనాలు ..
ఆడబిడ్డల ఆనందోత్సవాలు..!

- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రారంభమై ఉత్సవాలు
- ధనధనధన అమ్మవారు పాటకు నృత్యాలు
- వంగూరు గెలవలాంబ గద్వాల జోగులాంబ దేవాలయం వద్ద సంబురాలు



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

బోనాల పండుగలను ఆషాడ మాసంలోనే అధికంగా నిర్వహిస్తారు.. కొందరు శ్రావణమాస ప్రారంభంలోనూ ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా జరుపుకుంటారు. బోనాల పండుగ ఇప్పటికే ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ప్రారంభమైంది. ఈ పండుగ ప్రత్యేకంగా బడుగు బలహీన వర్గాలు పేదలు మధ్యతరగతి కుటుంబాలు అత్యధికంగా జరుపుకుంటారు. శివసత్తుల నాట్యాలు బోనాలతో ఊరేగింపులు వేప కొమ్మలతో నృత్యాలు బోనాల పండుగ ప్రత్యేకతలు. ముఖ్యంగా మైసమ్మ ఈదమ్మ పోచమ్మ తదితర దేవతలకు బోనాలను సమర్పిస్తారు. అత్యంత వైభవంగా జరుపుకునే ఈ బోనాల పండుగ గ్రామాలు పట్టణ ప్రజలు ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటారు. సాధారణంగా ఆషాడమాసంలో అమ్మవారు పుట్టింటికి వెళ్తుందని అనేక కథలు ప్రాచుర్యంలో ఉన్నాయనీ అందుకే భక్తులు కూడా ఈ పండుగ సమయంలో.. తమ ఇంటికి వచ్చిన ఆడబిడ్డలను దేవతలుగా భావించి, ప్రత్యేకంగా గౌరవించి బోనాలతో ఊరేగింపు చేస్తారనే నమ్మకం బలంగా ఉంది, బోనం లో ఇష్టమైన ఆహార వంటలతో బోనాలలో ఉంచి ఊరేగింపుతో వచ్చి గుడిలో సమర్పిస్తారు. మరికొందరైతే సాహసం భోజనాల ఏర్పాటు చేస్తారు.మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో వెలసిన మైసమ్మ దేవాలయానికి పట్టణంలోని వివిధ కాలనీల నుంచి ప్రజలు తరలివస్తారు. బోయిని గోపాల్ కాలనీలో మొట్టమొదట బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. బోయిని శ్రీనివాసులు మొదలుపెట్టిన ఈ పండుగ నిరంతరం కొనసాగుతుందని ఈ ప్రాంత ప్రజలు అంటున్నారు. గద్వాల జిల్లా అలంపూర్‌లో వెలసిన జోగులాంబ దేవాలయంలో సైతం బోనాలు నిర్వహిస్తారు. అదేవిధంగా శివసత్తుల పాటలు పాటలు ప్రజలను కనువిందు చేస్తాయి. . కళాకారులు దళిత సామాజిక వర్గానికి చెందిన వారు ఈ పండుగలో అత్యధికంగా పాలుపంచుకుంటారు .. కొన్ని గ్రామాలలో కోట మైసమ్మ కొలువుదీరి ఉంటుంది. బోనాల సందర్భంగా భక్తుల కోసం మౌలిక వసతులను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ దిశగా మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు చర్యలు తీసుకోవాల్సి ఉంది. గ్రామాలు పట్టణాలలో వృద్ధులు మహిళలు పిల్లల అనే తేడా లేకుండా బోనాల ఉత్సవాల్లో పాల్గొంటారు. ఒక్కొక్క ఊరిలో ఒకరోజు నెల రోజులు పాటు ఈ పండుగ జరుపుకుంటారు. ఈ పండుగ సందర్భంగా పట్టణాలకు వలస వెళ్లిన కూలీలు ఉద్యోగస్తులు చదువు కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన విద్యార్థులు సైతం గ్రామాలకు పట్టణాలకు వచ్చి బోనాల పండుగను తిలకిస్తారు. ఈ పండుగలో అధికంగా ప్రకృతి ఆరాధన కనిపిస్తుంది. వేప ఆకు. మట్టి కుండలు బొట్లు ఏర్పాటుచేసి. అందులో ఇష్టమైన ఆహారాన్ని అమర్చుతారు. ఉదయమే కోట మైసమ్మ దగ్గర భారీ ఊరేగింపులతో ప్రజలు వచ్చి కోలాటం బతుకమ్మ వంటి పాటలు పాడి సూపరులను కనువిందు చేస్తారు. ప్రధానంగా ప్రకృతి ప్రేమికులు ఈ పండుగను అత్యంత వైభవంగా జరుపుకోవడానికి ముందుండి అన్ని పనులు పూర్తి చేస్తారు. ఖరీఫ్ సాగు ప్రారంభమయ్యే దశలో ఈ బోనాల పండుగ వస్తుంటుంది. బోనాలు అత్యంత వైభవంగా జరిగితే పంటలు అధికంగా సాగు అవుతాయని గ్రామీణుల నమ్మకం. కర్రీ వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టే బోనాల పండుగను అత్యంత వైభవంగా జరిపి వ్యవసాయ పనుల్లో నిమగ్నం అవుతారు.

సీజన్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

- అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

వర్షాకాలంలో డెంగ్యూ, చికెన్ గున్యా, డయేరియా, విష జ్వరాలు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య,ఎస్.సీ.,ఎస్.టీ.,బీ.సీ.,మైనార్టీ,విద్యా శాఖ, మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దోమలు వృద్ధి చెందకుండా అంటీ లార్వా ఆపరేషన్ , ఫాగింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ఇందుకు గాను దోమలు వృద్ధి చెందే ప్రాంతాలు గుర్తించేందుకు ఇంటింటికీ తిరిగి గుర్తించాలని సూచించారు డయేరియా వ్యాధి రాకుండా వేడి చేసి చల్లారిన నీటిని తాగాలని అన్నారు. ప్రతి ఇంట్లో ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. పాఠశాలలు,రెసిడెన్షియల్ స్కూళ్లలో, అంగన్ ఎడీ సెంటర్‌లలో పిల్లలకు, విద్యార్థులకు హ్యాండ్ వాష్ ,పరిశుభ్రత పై అవగాహన కలిగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. దోమల నివారణకు ఇంట్లోని పూల కుండీలు, ఫ్రిడ్జ్, టైర్లు, కొబ్బరి బోండాలు తదితర వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. జపనీస్ ఎన్సెఫలిటీస్, డయేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా లాంటి విష జ్వరాలు ప్రబలకుండా విద్యార్థులకు,ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వసతి గృహాల్లోని పిల్లలకు వ్యాధుల గురించి అవగాహన కల్పించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ ప్రజలకు డయేరియా వ్యాధి రాకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఆశా వర్కర్ల ద్వారా ఇంటింటికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించడం జరుగు తుందన్నారు. డయేరియా చికిత్స మరియు నివారణ కేవలం అందించడానికి ప్రత్యేక బృందాలను పంపడం జరుగుతుందన్నారు. ఇంటింటా జ్వరా సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. బ్లాక్, జిల్లా సాయి ప్రచార సమీక్ష కార్యక్రమాలు చేపట్టడం జరుగు తుందన్నారు. సురక్షితమైన తాగునీరు , శుభ్రమైన టాయిలెట్స్ నీట్ , క్లీన్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కృష్ణ, డిఇఓ రవీందర్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి పాండు,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి చత్రు నాయక్,జిల్లా మలేరియా అధికారి డా.భాస్కర్ నాయక్, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ సీజన్లో నేలను బట్టి ..
వివిధ రకాల పంటలు వేసుకోవాలి : ఏవో



నవతెలంగాణ - రాజాపూర్

రాజపూర్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో గల వ్యవసాయ పొలంలో ఖరీఫ్ సీజన్లో చెల్కా పొలంలో నేలను బట్టి ఆయా రకాల పంటలను వేసుకోవచ్చునని ఏవో నరేందర్ పేర్కొన్నారు. ప్రత్తి పంటను జూలై 20 వరకు విత్తుకోవచ్చని, జూలై 20 నుంచి 30 వరకు ప్రత్తి విత్తినపుడు భూస్వభావాన్ని బట్టి తేలిక, మధ్యస్థ భూముల్లో దగ్గర అచ్చు వేసుకొని మొక్కల సంఖ్యను పెంచుకొనే విధంగా ప్రత్తి గింజలను విత్తుకున్నట్లైతే ప్రత్తి దిగుబడి తగ్గకుండా ఉంటుంది. జూలై మాసంలో మొక్కజొన్నకు నీరు ఇంకే సారవంతమైన నల్లరేగడి, ఎర్ర నేలలు లేదా ఒండ్రు కలిగిన ఇసుక నేలల్లో ఉదజని సూచిక 6.5 నుంచి 7.5 ఉన్న నేలలు మొక్క జొన్న సాగుకు అనుకూలం.వర్షాధారంగా దీర్ఘకాలిక, మధ్యకాలిక రకాలను జూ లై 15 వరకు, స్వల్పకాలిక రకాలను జూలై ఆఖరు వరకు విత్తుకోవచ్చు. కంది పంటను విత్తుకోవడానికి జూన్, జూలై మాసాలు అనువైనవి. ఆగష్టు వరకు కూడా విత్తుకోవచ్చు. ఆగష్టులో విత్తుకున్నట్లైతే మొక్కలు, సాళ్ళ మధ్య దూరం తగ్గించుకొని మొక్కల సాంద్రత పెంచుకోవాలి. ఒక హెక్టారుకు 5-6 కిలోలు విత్తనం అవసరం అవుతుంది. నేల స్వభావాన్ని బట్టి 120X20 సెం.మీ. నుంచి 240ఐ20 సెం.మీ. వరకు విత్తుకొచ్చు.

జూలైలో వరిలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు..

తెలంగాణ రాష్ట్రంలో జూలై మాసంలో కేవలం మధ్య కాలిక (135 రోజులు) లేదా స్వల్పకాలిక 120-125 రోజులు) రకాల నార్లను మాత్రమే పోసుకోవాలి. నేరుగా విత్తే పద్ధతిలో సాగు చేయాలనుకుంటే మధ్యకాలిక రకాలను జూలై 15 వరకు, స్వల్పకాలిక రకాలను జూలై చివరి వరకు విత్తుకోవచ్చు. సన్నగింజ రకాలను సాళ్ళలో విత్తడానికి ఒక ఎకరాకు 8 కిలోలు, వెదజల్లే పద్ధతిలో 10 కిలోలు వేసుకోవాలి. అదే దొడ్డుగింజ రకాలైతే 10 కిలోలు సాళ్ళలో విత్తడానికి, 12 కిలోలు వెదజల్లే పద్ధతిలో విత్తుకోవాలి. ఈ సంవత్సర పంటలలో ఇప్పటివరకు పత్తి పంటలు నాలుగువేల ఎకరాలలో వేయడం జరిగింది. మొక్కజొన్నవంటి పంటలు దాదాపుగా 3500 ఎకరాల్లో సాగుచేసినట్లు పేర్కొన్నారు.జొన్న 400 ఎకరాలలో, కందులు 400 ఎకరాలలో సాగు చేశారని, రాజాపూర్ మండల్ మొత్తంలో అన్ని రకాల పంటలు 25 ఎకరాల భూములలో వేసినట్లుగా నమోదైంది, 7, 8 వేల ఎక రాల పొలంలో వెంచర్లు ఖాళీగా ఉన్న బీడుభూములున్నాయని ఏఓ తెలిపారు.

'ఎన్టీఆర్ మహిళా డిగ్రీ పీజీ కళాశాలకు అటానమస్ గుర్తింపు'



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పాలమూరు యూనివర్సిటీ పరిధిలో అటానమస్ స్టేటస్ దక్కించుకున్న ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాల నిలిచింది. గురువారం పాలమూరు విశ్వవిద్యాలయం రిజిస్టర్ ప్రొఫెసర్ డాక్టర్ డీ. మధుసూదన్ రెడ్డి చేతులమీదుగా కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ అటానమస్ స్టేటస్ గుర్తింపు సర్టిఫికెట్‌ను అందుకున్నారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చే స్వయం ప్రతిపత్తి హోదా పొందడంతో స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ స్వయం ప్రతిపత్తి అనేది కొన్ని ఉన్నత విద్య ప్రమాణాలు పాటించే కళాశాలలకు ఇవ్వబడిన స్వేచ్ఛ, కళాశాల యొక్క ప్రస్తుత అవసరాల ఆధారంగా ఆ పాఠ్యాంశాలను అభివృద్ధి చేయడానికి మంజూరు చేయబడుతుందన్నారు. గ్లోబల్ ఎంప్లాయి బిలిటీ స్థాయికి అనుగుణంగా సొంతంగా కోర్సు లను అభివృద్ధి చేస్తాయని, వారి సొంత పరీక్షలను నిర్వహిస్తాయి, షెడ్యూల్ ప్రకారం ఫలితాలను ప్రచురిస్తాయని పేర్కొన్నారు. ఇప్పటి నుంచి ఎన్టీఆర్ కళాశాల అటానమస్ స్టేటస్ తో కళాశాల అభివృద్ధి ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయ్ కుమార్ మాట్లాడుతూ అటానమస్ హోదాతో కళాశాలకు కలిగే ప్రయోజనాలను వివరించారు.అడ్మిషన్ విధానం సులభం, సరళంగా ఉంటుందని, పాఠ్య ప్రణాళిక రూపకల్పనలో భవిష్యత్తులో గ్రాడ్యుయేట్లకు మరింత ఉపయోగకరంగా ఉండే విధంగా డిజైన్ చేస్తారని, విద్యార్థులు నైపుణ్యం కలిగిన అధ్యాపకులతో స్నేహపూర్వక బలమైన బంధాలను ఏర్పరచు కుంటారన్నారు.పరిశ్రమలతో పరస్పర సంబంధాల అవగాహన ఒప్పందంతో స్వయం ప్రతిపత్తి గల సర్టిఫికెట్స్, కోర్సుల రూపకల్పనలో, విద్యార్థులకు అదనంగా సంబంధిత రంగాలలో జ్ఞానం, నైపుణ్యాన్ని పెంపొందించడానికి నేషనల్ సెమినార్లు, వర్క్ షాపులు, ఈవెంట్లు, సింపోజియంలు , అతిథి ఉపన్యాసాలు ఏర్పాటు చేసుకోవచ్చునని, కళాశాల యొక్క పాఠ్య ప్రణాళిక కొత్త ట్రెండ్లతో అప్డేట్ గా ఉంటూ ప్రవేశం నుంచి విజయవంతమైన ప్లేస్మెంట్ ల వరకు విద్యార్థి పురోగతిని సులభతరం చేయడానికి సహాయ పడతాయని అన్నారు. డిజిటల్ టెక్నాలజీ , అధునాతన సాధనాల గణనీయమైన ఉపయోగంతో ఉన్నత విద్యాప్రమాణాలను విద్యా ర్థుల్లో పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు. అకాడమిక్ ఫ్లెక్సిబిలిటీ అనేది కోర్సుల కాలపరిమితి ఇంటర్ డిసిప్లినరీ ఎంపికలు అలాగే కళాశాల క్రెడిట్ సిస్టమ్ కలిగి ఉంటుంది విద్యార్థులు విభిన్న కార్యకలాపాల ద్వారా ఉన్నత స్థాయి ఆలోచన పరిశోధనలో పాల్గొనేలా చేస్తాయన్నారు. ఇంటార్వ్యూలు, ప్రజెం టేషన్ల, ప్రయోగాలు, అభ్యా సాలు , ఇంటర్నెట్ షిప్ల చాలా ఉపయోగకరంగా ఉంటాయన్నారు. పరిశోధన ఆవిష్కరణలు, రూపకల్పనలనేవి పరిశో ధనా సంస్కృతిని ప్రోత్సహిం చడానికి, సమాజాన్ని ప్రభావితం చేసే పరిశోధ నలను ప్రారంభించేందుకు అధ్యాపకులను ప్రోత్సహించడానికి దోహద పడుతుందన్నారు. విద్యార్థులకు అకాడమిక్ ఇతర ప్రోగ్రామ్లను నిర్వహించడానికి తగిన మౌలిక సదుపాయాలు సౌకర్యాలను మెరుగుపరు చుకో వచ్చునని తెలిపారు. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సర్టిఫికెట్స్ ను ప్రధానం చేస్తారని కళాశాల ప్రిన్సిపాల్ వివరించారు. కార్యక్రమంలో అటానమస్ నోడల్ ఆఫీసర్ ఆర్. లావణ్య, వైస్ ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ జహాన్, డాక్టర్ శ్రీపాద గంగాధర్, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ టి విజయలక్ష్మి తో పాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు..
అటానమస్ గుర్తింపు : ప్రిన్సిపాల్



నవతెలంగాణ - బిజినేపల్లి

మండలంలోని పాలెం గ్రామంలో 60 వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు అటానమస్ గుర్తింపుతో అరుదైన గౌర వం దక్కింది. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. విద్యా రాణి నాయకత్వంలో పనిచేస్తున్న అధ్యాపకుల, అధ్యాపకేతరుల బృందం కృషి అనిర్వచనీయం, అమోఘం. ఇప్పటికి మూడు సార్లు కళాశాల సాధించిన న్యాక్ గ్రేడింగ్‌లో అభివృద్ధి, అంకిత భావంతో పనిచేసే సిబ్బంది దొరకడం ఈ కళాశాలకు మహద్భాగ్యం. యుజిసి న్యూ ఢిల్లీ, రాష్ట్ర ఉన్నత విద్యా కమీషనర్, పాలమూరు విశ్వవిద్యాలయం వారు అడిగిన సమాచారాన్ని సమర్పించుటలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు కీలక పాత్ర వహించారు. కళాశాలలో ప్రతి విద్యా సంవత్సరం లో నిర్వహించే వివిధ కార్యక్రమాలతో పాటు, విద్యార్థుల ఉన్నత విద్యకోసం పాటు పడడమే కాకుండా, న్యాక్ వర్క్‌కు గానీ, అటానమస్ ప్రతిపాదనకు గానీ, కావలసిన నివేదికను సిద్ధపరిచి, యూజీసీ న్యూఢిల్లీ, ఉన్నత విద్యా కమీషనర్ వారికి అందజేయడం వలన వారు కళాశాలను సందర్శించి ఇక్కడున్న వసతులను, విద్యార్థుల అభివృద్ధిని బాగా పరిశీలించి, ఈ అరుదైన, అపూర్వమైన, అటానమస్ స్థాయి గుర్తింపును ప్రకటించడం జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లోనే కలికితురాయిగా, మేలు బంతిగా, చరిత్ర గలిగిన కాలేజీగా బడుగు బలహీనుల అభివృద్ధికి విద్యనే కారణమని, దార్శనిక దృష్టితో ఆనాడే ఆలోచించి, ఈ సంస్థను స్థాపించి కలలుగన్న శ్రీ తోటపల్లి సుబ్బయ్య కు ఘన నివాళి. నాగర్ కర్నూల్ జిల్లాలోనే అటానమస్ గుర్తింపు పొందిన ఏకైక కళాశాలగా, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని రెండవదిగా ఉన్నత గౌరవాన్ని దక్కించుకున్నదని, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. విద్యారాణి తెలిపారు. అటానమస్‌తో కళాశాలకు అదనపు మౌలిక వసతులు, విద్యార్థుల వసతిగృహం, కొత్త కోర్సులు రావడం తో పాటు సిలబస్ రూపకల్పన మూల్యాంకనం చేసుకునే వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. ఈ సందర్భ ంగా కాలేజీ సిబ్బంది, విద్యార్థులు, గ్రామ పెద్దలు, పాలెం గ్రామంలో అటానమస్ విజయోత్సవ ర్యాలీ తీశారు. ఈ ర్యాలీలో భాగంగా సుబ్బయ్య విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలెం పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు, సీపీడీసీ సభ్యులు గాడి సరేందర్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొని అభినందించారు.ఈ విజయాన్ని చూసి విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అన్నం కృష్ణయ్య, డా. సీ. నాగ రాజు, డా.కె. సుష్మ, కె. రాధాకుమారి, డీ. శివ, పీ. నాగలింగం, ఎం. రామ కృష్ణ, స్వప్న, కె. రవికుమార్, జి రమేశ్, యాదగిరి, డీ.కృష్ణ తేజ,ఎస్. ప్రవళిత, ఏ. మనోజకుమార్, ప్రకాష్, ఎం. డీ. హమీద్ పాషా, మహేశ్వర్లీ, యాదగిరి, కురుమయ్య, అక్బర్, బాలస్వామి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో ఖాళీగా ఉన్న పోస్టులను..
దళిత మహిళలకు అవకాశం కల్పించాలని వినతి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో వంటమనిషి, నైట్ వాచ్ మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ రెండు పోస్ట్ లు దళిత, మైనార్టీ వర్గానికి చెందిన నిరు ద్యోగ యువతులకు ఇవ్వాలని తహసీల్దార్, ఎంపీడీవో, మండల విద్యాధికారికి నాయకులు, గ్రామస్తులు వినతి పత్రం అందించారు. ప్రస్తుతం కేజీబీవీలో పనిచేస్తున్న నాన్ టీచింగ్, స్టాఫ్ మొత్తం కూడా బీసీ సామాజిక వర్గానికే చెందినవారు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న రెండు ఖాళీలకు నోటిఫికేషన్ వేసి ఎస్సీ, మైనార్టీ లకు అవకాశం కల్పించాలని తెలిపారు. ఈ మధ్యనే గ్రామానికి చెందిన కొంత మంది నాయకులు గ్రామానికి చెందిన నిరుద్యోగయువతులతో డబ్బులు తీసుకొని మేము మిమల్ని కేజీబీవీలో పెడతామని పైరవీలు చేస్తున్నారని, ఈ విషయాన్ని పరిశీలించి న్యాయపరంగా రెండు పోస్టులను సామాజిక వర్గానికే ఇచ్చేటట్లు చర్యలు తీసుకోవాలని వినతిలో పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, మాజీ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్, పాకిరా స్వామి, కొత్త వెంకటేష్, శివ, సైఫోద్దీన్ ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
శుక్రవారం | జూలై 12, 2024 | www.navatelangana.com



అన్ని ధ్రువపత్రాలు ఉండాలి:ఎంవీఐ

నవతెలంగాణ-పెబ్బేరు

ప్రతి వాహనాదారుడు అన్ని ధ్రువపత్రాలు కలిగి ఉండాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వాసుదేవరావు అన్నారు. గురువారం పెబ్బేరు మున్సిపాలిటీలోని కొల్లాపూర్ కమాన్ దగ్గర జైహనుమాన్ బోలేరో వాహన అసోసియేషన్ కార్యాలయాన్ని ఆయన ఎస్సై హరిచంద్రర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వాహనదారులు వాహనాలను జాగ్రత్తగా నడపాలని, ప్రతి వాహన దారుడు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సంఘ అధ్యక్షుడు రాజశేఖర్, ఉపాధ్యక్షుడు జమదగ్ని, జనరల్ సెక్రెటరీ లోకేష్ నాయక్, జాయింట్ సెక్రెటరీ రామకృష్ణ, అసోసియేషన్ సభ్యులు స్వామి, మక్బూల్, రామస్వామి, రమేష్, నిరంజన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మోకాళ్లపై కూర్చొని కౌన్సిలర్ నిరసన



నవతెలంగాా-అమరచింత

అమరచింత మున్సిపల్ కార్యాలయం ఎదుట నాలుగో వార్డు కౌన్సిలర్ సింధు గురువారం మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగో వార్డులో రోడ్డును కబ్జా చేసిన వ్యక్తిపై చర్య తీసుకోకుండా పురపాలక అధికారులు జాప్యం చేస్తున్నారన్నారు. 13 ఏళ్ల కిందట పెద్దల సమక్షంలో రోడ్డును వదిలి పెట్టాలని తీర్మానం చేసినా రోడ్డును ఎందుకు కబ్జా చేశావని ప్రశ్నించినందు వార్డుకు చెందిన ఎస్.కుర్మన్న తనపై కోర్టులో కేసు పెట్టాడని తెలిపారు. రోడ్డు కబ్జాపై నాలుగు సంవత్సరాల నుంచి మున్సి పల్ అధికారుల చుట్టూ తిరుగుతున్నా లాభం లేదని అందుకే నిరసన చేపట్టాల్సి వచ్చిందన్నారు. తక్షణమే రోడ్డును కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. మోకాళ్లపై కూర్చొనే కమిషనర్ నూరుల్ నజీబ్‌కు ఆమె వినతిపత్రం అందజేశారు.

సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలి

- గిరిజనులకు ఇచ్చిన హామీని అమలు చేయాలి
- గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బాల్యానాయక్



సమావేశంలో మాట్లాడుతున్న బాల్యానాయక్

నవతెలంగాణ-పాన్‌గల్

తమ సమస్యల పరిష్కారం కోసం గిరిజనులు ఉద్యమించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు, వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.బాల్యా నాయక్ పిలుపు నిచ్చారు. గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్నా బాల్యానాయక్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల 15 తేదీ నుంచి ఆగస్టు 9 వరకు తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ప్రతి తండాలో నెలకొన్న సమసలపై గిరిజన సంఘం ఆధ్వర్యంలో సమగ్ర సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్వేలో గుర్తించిన సమస్యల పరిష్కారం కోసం దశల వారీగా పోరాటం కొనసాగించాలని గిరిజనులకు పిలుపునిచ్చారు. నాలుగు సంవత్సరాల నుంచి గిరిజన కార్పొరేషన్ ద్వారా రుణాలు అందడం లేదన్నారు. తండాల్లో మౌలిక వసతులు కూడా లేవన్నారు. వీటన్నిటిపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే సంఘం ఆధ్వర్యం ఆందోళనలు చేపడ్తామని హెచ్చరించారు.

బాలలతో పనిచేయిస్తే కఠిన చర్యలు

- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్

నవతెలంగాణ-వనపర్తి

జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు ఉన్నట్లు గుర్తిస్తే యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముష్కాన్, పోక్సో కేసులపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 1 నుండి 31 వరకు జరిగే ఆపరేషన్ ముష్కాన్ బృందాల ద్వారా పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. హోటళ్లు, కిరాణా షాపులు, ఇటుకబట్టీ, పత్తి చేలల్లో ఎక్కడైనా బడి ఈడు పిల్లలు పని చేస్తూ ఉంటే రెస్క్యూ చేయాలని సూచించారు. పిల్లల చేత ఎక్కడైనా వెట్టిచాకిరి చేయిస్తున్నట్లు తెలిస్తే కేసులు బుక్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెస్క్యూ చేసిన పిల్లలకు, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి పిల్లలను విద్యా సంస్థలలో చేర్పించాలని సూచించారు. చైల్డ్ కేర్ సెంటర్లలో దోమలు వ్యాప్తి చెందకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్రై డే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పోక్సో కేసులపై చర్చిస్తూ బాధితులకు నిబంధనల ప్రకారం అందాల్సిన పరిహారం సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిబాయి, విద్యా శాఖ ఏడీ. నరహరి, హెల్త్ డిపార్ట్ మెంట్‌నుంచి పరిమళ, ఆర్‌డిఎస్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు చిన్నమ్మ థామస్, డీసీపీఓ రాంబాబు, సిడబ్ల్యుసి సభ్యురాలు వనజ కుమారి, పోలీస్ శాఖ నుంచి రవి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

స్థలాల కబ్జా దారులపై చర్య తీసుకోవాలి

నవతెలంగాణ- అమరచింత

అమరచింత మునిసిపాలిటిలోని పీర్లచావిడి ఖాళీ స్థలాల కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని ముజావర్లు, ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతిపత్రం అందజేశారు. అమరచింత పట్టణంలోని పలు కాలనీలో ఉన్న అసూరుఖాన(పీర్ల చావిడి) సమీపంలో ఉన్న ఖాళీ స్థలాలను ఇతరులు కబ్జా చేసి తప్పుడు పత్రాలను సృష్టించి ఆ స్థలాలను కబ్జా చేశారని ఎమ్మెల్యేకు ముస్లిం పెద్దలు విన్నవించారు. పీర్ల చావిడికి సంబంధించిన ఖాళీ స్థలాలను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జామియా మసీదు కమిటీ అధ్యక్షుడు అయుబుఖాన్, ముస్లిం పెద్దలు ఎండి. ఖాజా, మౌలానా ఖాదర్, ఖదీర్, ఫయాజ్, తౌఫిక్, లు కోరారు. అలాగే పట్టణంలో ఉన్న కబరస్థాన్ లో ప్రహరి గోడను ఎమ్మెల్యే నిధులను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విత్తన శుద్ధితో అధిక దిగుబడి

- మండల వ్యవసాయాధికారి వినయ్‌కుమార్

నవతెలంగాణ-ఆత్మకూర్

విత్తన శుద్ధితో దిగుబడి అధికం ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య రైతులు ఇటీ కాలంలో విత్తన శుద్ధి చేసుకొనుటకు అనుకూల సమయమని ఆత్మకూరు వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి విత్తనాలు అనగా ఆర్ఎస్ఆర్ అనుకూలం, వీటిని తీసుకొని 24 గంటలు నానబెట్టి ఒక కిలో విత్తనాలకు, ఒక గ్రామ్ కార్బో డిజం,,కలిపి విత్తన శుద్ధి , 24 గంటలు నానబెట్టి, తర్వాత మండలలో చలినట్లయితే మొలకలు, బలంగా, అధికంగా వస్తాయని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి, కంది, పంటలు 20 ,30 రోజులు దాటినట్లయితే కలుపు తీసుకోవాలని ,లేదా కలుపు మొక్కల నివారణ హిమజ ఫెర్ర పిచికారి చేసినచో కలుపు మొక్కలు తొలగిపోతాయని దీనితో మొక్కల పెరుగుదల పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు .వర్షాలు పడిన తర్వాత కంది, పత్తి మొక్కలకు 20 కేజీల యురేయ, 10 కేజీల ఫాటోస్ కలిపి మొక్కలకు చితికారి చేసినట్లయితే మొక్క ఎదుగుదల పెరిగి అధిక దిగుబడులు వస్తుందని పేర్కొన్నారు .మండలంలో పత్తి 1795 ఎకరాలలో రైతులు పండిస్తున్నట్లు, అదే విధంగా ,కందులు పంటలు 390 ఎకరాలు,ఆముదం 19 ఎకరాలలో సాగు చేస్తున్నట్లు అదే విధంగా వరి 34 ఎకరాలు సాగు చేస్తారని ఆయన పేర్కొన్నారు.

బాధితుడికి ఆర్థికసాయం

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామానికి చెందిన మీసాల రాజు ప్రమాదానికి గురికాగా వైద్యులు ఒక కాలు తీసేశారు. విషయం తెలుసుకున్న హైదరాబాద్‌లో ఉండే గ్రామస్తులు మీసాల కర్ణాకర్, గోపాల్, కృష్ణయ్య, రాముడుతో పాటు 20 మంది గురువారం సంగినేనిపల్లికి వచ్చి బాధితుడిని పరామర్శించి రూ. 50వేల ఆర్థిక సాయం అందజేశారు.



నగదు అందజేస్తున్న గ్రామస్తులు

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

- విద్యార్థులకు పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజురియింబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాఘవ, ఎం.ఆది
- విద్యార్థులతో కలిసి చలో కలెక్టరేట్

నవతెలంగాణ-వనపర్తి

ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాఘవ, ఎం.ఆది డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ విడుదల చేయాలంటూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటి ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్య అంధకారంలోకి నెట్టబడందన్నారు. రాష్ట్ర సాధనం అనంతరం పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం పేద విద్యార్థుల చదువులపై చిన్న చూపు చూసిందన్నారు. పేద విద్యార్థులు అందులోనూ ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజికంగా వెనకబడ్డ విద్యార్థులు ఉన్నత చదువులకు ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి చదువుతున్నారన్నారు. గత ఆరేళ్ల నుంచి విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో పేద



కలెక్టరేట్ కార్యాలయానికి ర్యాలీగా వస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు



కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు

విద్యార్థులు చదువులను మధ్యలోనే వదిలేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరానికి 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్షిప్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారన్నారు. వీరికి సంవత్సరానికి మూడు వేల కోట్లు అవసరం కాగా గత ఆరు సంవత్సరాల నుంచి రూ. 8,214 కోట్ల బకాయిలు ఉన్నాయన్నారు. విద్యార్థులు ఆందోళన చేసినప్పుడు ప్రభుత్వం టోకెన్లు జారీ చేయడం తప్ప ట్రెజరీల నుండి ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం, పాలకులు మారిన విద్యార్థుల జీవితాలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేసి కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలని, లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, పెద్దమందడి బీసీ బాలుర హాస్టల్ భవనం శిథిలావస్థకు చేరిందని తక్షణమే నూతన భవనం నిర్మించాలని, వనపర్తి జిల్లా కేంద్రంలోని బీసీ హాస్టల్ కు స్థలం, బడ్జెట్ ఉన్నా పనులు ప్రారంభించకపోవడం ఏంటని ప్రశ్నించారు. నూతనంగా ఏర్పడ్డ చిన్నంబావి, అమరచింత, మదనపురం, రేవల్లి మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి, ప్రభుత్వ విద్యా రంగ సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్, అనిల్, జిల్లా కమిటీ సభ్యులు సాయి, రమేష్, నీలోత్పల్, వెంకటేష్, పూజ, శ్వేత, రాజవర్ధన్, లక్ష్మణ్, రాజేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే లక్ష్యం

- ప్రభుత్వ పాఠశాలను బలోపేతానికి కృషి
- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

నవతెలంగాణ-ఆత్మకూరు

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 76 మంది కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పేదవాడి ఇంటికి సంక్షేమ పథకాలు అందే విధంగా తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆత్మకూరు మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నానన్నారు. పట్టణాభివృద్ధికి మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు కోరిన విధంగా త్వరలోనే రూ.రెండు కోట్లు అభివృద్ధి కోసం మంజూరు చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలను మహిళా సంఘ సభ్యుల ద్వారా అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు, మండలంలోని పాఠశాలల మరమ్మతులకు కోటిన్నర మంజూరు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకు ప్రకటించిన మాదిరిగా ఆగస్టు 15 లోపు 2 లక్షల రుణమాఫీ చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆత్మకూరు నుండి రేచింతల వరకు రోడు నిర్మాణానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఆత్మకూర్ పట్టణ సమీపంలో వెల్‌కం బోర్డు, పరమేశ్వర స్వామి దేవాల యానికి వెళ్లేందుకు చెరువులో బ్రిడ్జి నిర్మించి రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. ఆత్మ కూర్ రెవెన్యూ డివిజన్ కోసం ఇదివరకే శాసనసభలో ప్రస్తావించామని దానిని సాధించేందుకు కృషి చేస్తా నని, ఆత్మకూరు పట్టణంలో పీజీ కళాశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపి నట్లు ఆయన తెలిపారు. రాబో యే 10 రోజు ల్లో రూ.45 కోట్లతో ఆసుపత్రి పునర్ని ర్మాణానికి కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాల అభి వృద్ధికి కోటి 80 లక్షలు మంజూరు చేశామన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

ఆత్మకూరు నుంచి జూరాల మీదుగా గద్వాలకు వెళ్లేందుకు జూరాలగ్రామం దగ్గర కృష్ణా నదిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఆత్మకూరు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విని కుమార్, బీసీ డీ నుంచి ఏకి మార్చాలని ముదిరాజ్‌లు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందేశారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ రాజు, ఎంపీడీవో సుజాత మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవి కుమార్‌యాదవ్, వైస్‌చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, ఆత్మకూరు సింగిల్ విండో చైర్మన్ గాడి కృష్ణమూర్తి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాట్లపై ఎమ్మెల్యే సమీక్ష



అధికారులతో కలిసి ఏర్పాట్లును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ- వనపర్తి

రైతు భరోసాపై వనపర్తి జిల్లాలో క్యాబినెట్ సబ్‌కమిటీ ఆధ్వర్యంలో ర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమ ఏర్పాట్లపై గురువారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్యక్రమ స్థలం, హెలీప్యాడ్‌ను అధికారులతో కలిసి పరిశీ లించారు. అనంతరం మాట్లాడుతూ వనపర్తి జిల్లా ఐడిఓసి సమావేశ మందిరంలో క్యాబినెట్ సబ్ కమిటీ రైతులతో రైతు భరోసా అభిప్రాయ సేకరణపై కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, రెవెన్యూ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎక్సైజ్ శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లురవి ఉమ్మడి మహబూబ్‌నగర్‌కు చెందిన ఎమ్మెల్యేలు పాల్గొంటారన్నారు. సమావేశ మందిరంలో సరిపడా స్థలం లేనందున మీడియాకు లోపల ఫొటో, వీడియోలు తీయడానికి అనుమతి లేదని ఫోటోలు వీడియోలు ఎప్పటికప్పుడు మీడియా సమాచార అధికారి కార్యాలయం నుంచి అందజేయనున్నట్లు డీపీఆర్‌ఓ సీతారాం నాయక్ తెలిపారు. అక్రిడేషన్ కార్డు ఉన్న మీడియా వారికే ఐడిఓసి కార్యాలయంలోకి అనుమతి ఉంటుందని తెలిపారు.

మొక్కల పెంపకం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

మొక్కల పెంపకం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. వనపర్తి మండలం సవాయిగూడెం ఫారెస్ట్‌లో గురువారం ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభిప్రాయ సేకరణను విజయవంతం చేయాలి

నవతెలంగాణ- పెబ్బేరు

వనపర్తి జిల్లా కేంద్రంలో రైతు భరోసా పథకంపై సబ్‌కమిటీ చేపట్టనున్న అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలో నిర్వహించనున్న కార్యక్రమానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని రైతులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

ఆంగ్ల ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం జోలీ ఫోనిక్స్ స్వచ్ఛద సంస్థ ఆధ్వర్యంలో ఒకటో తరగతికి ఇంగ్లీష్ బోధించే ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. అనంతరం ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ శిక్షణ ఒకటో తరగతి చదివే విద్యార్థులకు ఇంగ్లీష్ భాష సులభంగా అర్థమయ్యే రీతిలో ఉంటుందని దీని ద్వారా వారిలో బోధనాంశాలు సులువుగా గుర్తు పెట్టుకోగలుగుతారని తెలిపారు. రెండు రోజులపాటు జరుగుతున్న శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా డీఈవో గోవిందరాజులు హాజరై పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి మద్దిలేటి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, ప్రధానోపాధ్యాయుడు శంకరయ్య, అకాడమిక్ మానిటరింగ్ అధికారి మహానంది తదితరులు పాల్గొన్నారు .

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం



ఎమ్మెల్యే శ్రీహరిని సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు బార్ అసో సియేషన్ ఆధ్వర్యంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ ఇటీవల మక్తల్ నియోజక వర్గ కేంద్రంలో సివిల్ మరియు క్రిమినల్ కోర్టు ఏర్పాటు మంజూరు చేయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు . అనంతరం ఆయనను శాలువాతో సన్మానించి, పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా ఆత్మకూరు కోర్టుకు వచ్చే ప్రధాన రహదారి నుండి కోర్టు వరకు వచ్చే దారిని 22 ఫీట్ల రోడ్డుకు చేసి మంచి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు, అదేవిధంగా ఆత్మకూరు ను రెవెన్యూ డివిజన్ చేయాలని, మరికొన్ని మండలాలు ఆత్మకూరు మండలంలో కలపాలని కోరడం జరిగింది. కోర్టు ఆవరణలో కక్షిదారులు ఉండేందుకు గా ను ఒక గది నిర్మించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ తప్పకుండా రోడ్డు నిర్మాణం చేపడతానని, రెవెన్యూ డివిజన్‌కు కృషి జరుగుతున్నట్లు, అదే విధం గా జిల్లా పునర్విభజన, మండల విభజన ఏర్పాట్ల సందర్భం వచ్చినపుడు తప్ప కుండా వీటిని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. కోర్టు ఆవరణలో కక్షిదారుల కోసం గది ఏర్పాటుకు కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ బార్ అసోసి యేషన్ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది అక్కల నారాయణ గౌడ్, సీనియర్ న్యాయవాది వై తిప్పారెడ్డి, జి కెరాములు ,డి అశోక్ కుమార్, అశోక్ కుమార్ గౌడ్, ఎట్కు ,విజయ భాస్కర్ రెడ్డి, మొగిలి గంగాధర్ గౌడ్, రవీందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

నవతెలంగాణ- వనపర్తి

ప్రపంచ జనాభా దినోత్సవాన్ని బుధవారం వనపర్తి జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ కృష్ణ, జిల్లా డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అల్లే శ్రీనివాసులు అవగాహన ర్యాలీ జెండా ఊపి ప్రా రంభించారు. ఈ సందర్భంగా అల్లే శ్రీనివాసులు మాట్లాడుతూ 2024 లో భారత దేశంలోని ప్రస్తుత సంతాన ఉత్పత్తి రేటు ప్రతి స్త్రీకి 2.122 జననాలు, 2023లో భారతదేశంలో సంతానో త్పత్తి రేటు స్త్రీకి 2.139 జననాలు, 2022లో భారత దేశంలో సంతాన ఉత్పత్తి ప్రతి స్త్రీకి రేటు 2.159 ఉన్నదన్నారు ప్రపంచ జనాభా దినోత్సవం యొక్క లక్ష్యం ప్రతి సంవత్సరం మారు తూ ఉంటుందన్నారు. కుటుంబ ప్రణాళిక, పునరుత్పత్తి ,ఆరోగ్యం, తల్లి బిడ్డల ఆరోగ్యం మరియు యువత సాధికారత, వంటి కీలక అంశాల పైన దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భం గా జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన డాక్టర్ ఈ అరుణ్ జ్యోతి, అశోక్ కుమార్, సూపర్‌వైజర్ సుచిత్ర, ఏఎన్ఎం బుడ్డమ్మ ఆశాకార్యకర్త రేణుకకు ప్రశంశ పత్రం అందజేసి సన్మానించారు. ఒక సంతానానికి ఆపరేషన్ చేయించుకున్న దంపతులకు వెయ్యి రూపాయల చెక్కు పారితోషికం రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ మంజుల, మాస్ మీడియా అధికారి చంద్రయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ జైమధు, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాస్ కొండ, జిల్లా స్టాటిస్టికల్ ఆఫీసర్ నార్య బుగ్గప్ప, హెల్త్ సూపర్వైజర్లు నర్సింగరావు, మహేశ్వర చారి, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.



గొర్రెల దొంగల అరెస్ట్

నవతెలంగాణ-ఆత్మకూర్

మండలంలో గొర్రెలు చోరీ చేసిన నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ శివకుమార్, ఎస్ఐ నరేందర్ తెలిపారు. వారి వివరాల మేరకు గత నెల 29వ తేదీ అర్ధరాత్రి మోట్లంపల్లి గ్రామ శివారులో పరమాల వెంకటేశ్వరమ్మ పొలంలో పశువుల షెడ్డులో ఉన్న 18 గొర్రె పొట్టేళ్లను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. దీనిపై బాధితురాలు ఆత్మకూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసికొని దర్యాప్తు చేపట్టిన పోలీసులు గురువారం మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో ఆత్మకూరు పట్టణంలోని జూరాల ఎక్స్ రోడ్ వద్ద ఎస్సై నరేందర్ సిబ్బందితో వాహనాల తనిఖీ చేస్తుండగా ఆటోలో వున్న ఏపీలోని నంద్యాల జిల్లా పగిడాల గ్రామానికి చెందిన ఎరుకలి రాజు, చిన్న మద్దిలేటి , గున్నిద్దుల మల్లికార్జున్, ఎరుకలి హరికృష్ణ పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకొని విచారించగా వారు గత నెల 29వ తేదీన మోట్లం పల్లి గ్రామ శివారులోని షెడ్డులో గొర్రెల దొంగతనం చేసింది తామేనని ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. దీంతో వారిని రిమాండ్ కు తరలించామని మరో నిందితుడు ఎరుకలి పోషన్న పరారీలో ఉన్నట్లు తెలిపారు. కేసు దర్యాప్తులో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్స్ యుగంధర్, భీమయ్య, ఎస్ఐ నరేందర్‌ను సీఐ శివకుమార్ అభినందించారు.



బాలల హక్కులు కాపాడుదాం

- మండల కో-ఆర్డినేటర్ ఆది చంద్రయ్య

నవ తెలంగాణ-కోడేరు

బాలల హక్కులు కాపాడుదామని ఎఫ్ఆర్‌డీఎస్ మండల కో-ఆర్డినేటర్ ఆది చంద్రయ్య అన్నారు. గురువారం ఫౌండేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో కోడేర్ మండలం తీగలపల్లి గ్రామంలో బాలల హక్కులు కాపాడుదామని ప్రజలకూ అవగాహన కల్పించారు. అనంతరం ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్ఆర్‌డీఎస్ స్వచ్ఛంద సంస్థ 2012లో స్థాపించి బాలల హక్కులపై, బాల్య వివాహాలపై, మహిళా చట్టాలపై, బాలకార్మికులకు ప్రత్యేక శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి అక్కడి నుండి రెసిడెన్సీ స్కూల్‌లో చేర్పించారు. తల్లి లేదా తండ్రి లేని బాలలను గుర్తించి వారికి ప్రభుత్వ హాస్టల్‌లో చేర్పించారు. రైతుల విషయాలపై అవగాహన కల్పిస్తూ ముందుకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివారెడ్డి. మహిళ సంఘం అధ్యక్షురాలు అరుణ, అంగన్వాడీ టీచర్ కృష్ణమ్మ, బాలనాగమ్మ, తిరుపతమ్మ, ఎఫ్ఆర్‌డీఎస్ క్లస్టర్ కో-ఆర్డినేటర్ రామ కృష్ణ, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

వడ్డెరలకు అన్ని రంగాలలో.. సముచిత స్థానం కల్పించాలి



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

ప్రభుత్వం వడ్డెర కులానికి చెందిన వారికి అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించాలని వడ్డెర సంఘం సీనియర్ డాక్టర్ కురుమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వడ్డెరలు నేటికీ సంచార జీవులుగానే బ్రతుకుతున్నారని, ఏ ప్రభుత్వం వచ్చినా వడ్డెరలను ఆదుకున్న పాపాన పోలేదని ఆయన అన్నారు. ప్రత్యేక తెలంగాణ వచ్చి పది సంవత్సరాలైనా వడ్డెర కులాలకు ఏలాంటి ప్రభుత్వ సహాయ సహకారాలు అందించడంలో బీఆర్ఎస్ విఫలంగా అయిందని ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్నట్లు ఉందని. ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా వడ్డెరలకు విద్య, వైద్య, ఇండ్ల స్థలాల కేటాయింపులో ప్రభుత్వం అందించే పథకాలలో, రాజకీయాలలో, ఆర్థికంగా ఆదుకొంటూ సముచిత స్థానం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వడ్డెర మాజీ ఎంపీటీసీలకు ఘన సన్మానం. మండల కేంద్రంలో వడ్డెర కుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వడ్డెర కులం నుంచి గెలుపొందిన సాతాపూర్ గ్రామానికి చెందిన ఎంపీటీసీ వెంకటస్వామిని, దేవినేనిపల్లి గ్రామానికి చెందినఎంపీటీసీ యామని మాధవిని మండల వడ్డెర కుల సంఘం నాయకులు శాలువాలు కప్పి పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో ముఖ్యంగా డాక్టర్ జరుపటి కురుమూర్తి, పెద్ద కురుమయ్య, ఓ.వెంకటస్వామి, మండల అధ్యక్షులు నరసింహ, ఉపాధ్యక్షులు కొమ్మిరి, రమేష్, దాసర్ల శివ, ఇరగదిండ్ల మల్లేష్, దండుగుల మద్దిలేటి, ప్రధాన కార్యదర్శి జరుపటి రాజు, పల్లపు మల్లేష్, దేరంగుల నరేష్, వడ్డెర కుల సంఘం నాయకులు ముద్దంగుల వెంకటస్వామి, ముద్దంగుల ధనరాజ్, ఎస్.శేఖర్, నరేష్, ముద్దంగుల తిరుపతయ్య, చిన్న సుల్తాన్, నిరంజన్, నాగేష్, ఎస్.కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు.. 60వేల మైక్ సెట్ పూర్వ విద్యార్థుల అందజేత



నవ తెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1986-87 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.60వేల విలువగల మైక్ సెట్‌ను గురువారం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు జి.శ్రీలతకి అందజేశారు.పాఠశాలలో చదివి ప్రస్తుతం అమెరికాలో ఉంటున్న అర్థం శరత్‌కుమార్ ఆర్థిక సాయంతో పాఠశాల విద్యార్థులకు అందజేశినట్లు పి.వంశీమోహన్ తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మధుసూదన్, శివయ్య రాజేందర్ రెడ్డి, చంద్రశేఖర్, హరిబాబు, పూర్వ పాఠశాల ఉపాధ్యాయులు జగపతిరావు, భగవంతు రెడ్డి, గోపాలరెడ్డి, సిహెచ్. కృష్ణ, సుదర్శన్ గౌడ్, విష్ణుమూర్తి తదితరలు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- బొల్గం దివాకర్ గౌడ్



నవతెలంగాణ - ఊరుకొండ

తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా నియమితులైన డాక్టర్ జితేందర్ ని ఊరుకొండ మండలం మాదారం గ్రామానికి చెందిన బొల్గం దివాకర్ గౌడ్ గురువారం హైదరాబాద్ డీజీపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్రంలో ప్రజలకు శాంతి భద్రతలపట్ల ఎలాంటి ఆటంకాలు ఇబ్బందులు ఎదురుకాకుండా చర్యలు తీసుకునేలా ఆదేశించాలని డీజీపీని కోరారు.

పండుగ సాయన్న విగ్రహావిష్కరణకై ఎమ్మెల్యేకు ఆహ్వానం



నవతెలంగాణ-మక్తల్

నిజాం రాజ్యంలో తిరుగుబాటు దారుడు, బహుజన వీరుడు పండుగ సాయన్న విగ్రహా విష్కరణకు హాజరుకావాలని కోరుతూ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి ముదిరాజ్ నేతలు ఆహ్వాన పత్రిక అందజేశారు. పండుగ సాయన్న జయంతి సందర్భంగా 17న బుధవారం పాలమూరు జిల్లా హన్వాడ మండల కేంద్రంలో పండుగ సాయన్న విగ్రహావిష్కరణకు హాజరు కావాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని శాలువాతో ఘనంగా సత్కరించారు. పేదప్రజల పక్షాన పోరాడిన యోధుడు, చరిత్ర మరిచిన వీరుడు పండుగ సాయన్న అని కొనియాడారు. కార్యక్రమంలో బాలక్రిష్ణారెడ్డి, చంద్ర కాంత్ గౌడ్, పండుగ సాయన్న సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు క్రిష్ణ ముదిరాజ్, ముదిరాజ్ నేతలు మైత్రి యాదయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోనెల శ్రీనివాస్, విగ్రహావిష్కరణ అధ్యక్షుడు పల్లెమోని యాదయ్య, రాఘవేంద్ర, శేఖర్, మేకల శివ, మల్లేష్ పాల్గొన్నారు.

ఆరోగ్య సేవా కార్యక్రమాలలో ముందుంటా : ఎమ్మెల్యే



నవ తెలంగాణ-బిజినపల్లి

ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు నిర్వహించే సేవా కార్యక్రమాలలో తాను ముందుంటానని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం బిజినపల్లి మండలం పాలెం గ్రామంలో టీజీఆర్టీసీ ఉద్యోగులకు ఆరోగ్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన వైద్యశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులకు దంత వైద్య రంగానికి సంబంధించిన అవసరాలు ఉంటే తాను సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. రాజకీయాలలోకి వచ్చిన తర్వాత వైద్య రంగానికి కొద్దిగా దూరం కావలసి వచ్చిందని ఎప్పుడూ ఎలాంటి సేవలు అవసరం ఉన్న తాను 24గంటలు అందుబాటులో ఉంటానని తెలిపారు. రీజియన్ పరిధిలోని ఐదు డిపోలకు సంబంధిం చిన ఉద్యోగులు ఈ వైద్యశాలలో సేవలు పొందాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం శ్రీదేవి, డీఎం దేవరాజు, డాక్టర్ శైలజ, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

కనుమరుగవుతున్న 'అటవీ ఉత్పత్తులు'

- కనిపించని తేనె, విప్పపూల చెట్లు
- ప్రశ్నార్థకంగా చెంచుల జీవనం

నవతెలంగాణ-అచ్చంపేట

అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్ట్ ఏరియా నల్లమల్ల అభయ ప్రాంతంలో అటవీ ఉత్పత్తులు కనుమరుగయ్యాయి. క్రమ క్రమంగా అడవిలో ఉత్పత్తులు అంతరించిపోయాయి. తేనె పట్టు, విప్పపూల చెట్లు కనుమరుగయ్యాయి. అటవీ ఉత్పత్తులను సేకరించి వాటిని గిరిజన కార్పొరేషన్ సంస్థలు విక్రయించి నిత్యవసర వస్తువులు తీసుకెళ్లి జీవనం గడిపే చెంచులు నేడు వారి జీవనం ప్రశ్నార్థకంగా మారింది. చెంచులు సేకరించిన అటవీధిపతులు కొనుగోలు చేయడానికి గిరిజన కార్పొరేషన్ సంస్థ డీఆర్ డిపోలు ఏర్పాటు చేసింది. నాగర్‌కర్నూలు జిల్లాలో 22 డీఆర్ డిపోలు ఉన్నాయి. చెంచుల కోసం ఏర్పాటైన గిరిజన కార్పొరేషన్ సంస్థ, ఐటీడీఏ అధికారులు చెంచులకు ఉపాధి కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు.

అటవీ ఉత్పత్తులు..

ముష్టి గింజలు, కుంకుడు కాయలు, ఇప్పపూలు, కరక్కాయలు, నల్ల జీడిగింజలు, నరమామిడి చెక్క, చింతపండు, మారేడు గడ్డలు, ఉసిరికాయలు, చిల్లగింజలు, కానుగ గింజలు మొదలగు ఉత్పత్తులు నేడు అంతరించిపోయాయి. కేవలం ముష్టి గింజలు, చింతపండు కుక్కుడుకాయలు మాత్రమే లభిస్తున్నాయి. అక్కడక్కడ కొన్ని అటవీ ఉత్పత్తులు లభిస్తున్నప్పటికీ ఫారెస్ట్ అధికారుల ఇబ్బందుల వల్ల సేకరించడానికి చెంచులు ఆసక్తి చూపడం లేదని తెలుస్తుంది. అడవిలో తిరగడానికి ఫారెస్ట్ శాఖ అధికారులు ఆంక్షలు విధించడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటవీ ఉత్పత్తులు సేకరిస్తున్న చెంచులకు గిరిజన కార్పొరేషన్ సంస్థ వారు ప్రత్యేకంగా గిరి కార్డులు ఇచ్చారు. ప్రస్తుతం ఆ కార్డులు నిరుపయోగంగా ఉన్నాయి. గిరిజన సహకార సంస్థ మన్ననూరు పరిధిలో 4 వేల కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఐటీడీఏ పరిధిలో 150 చెంచు పెంటలు ఉన్నాయి. 14 వేలా చెంచు జనాభా ఉన్నట్లు అధికారులు లెక్కలు చెబుతున్నాయి. అప్పాపూర్, రాంపూరు, బౌరాపూరు, ఈర్ల పెంట, మేడి మొలకల, సంగిడి గుండాల, అగర్లపెంట, పుల్లయ్యపల్లి, చెంచు పెంటలలో అటవీ ఉత్పత్తులు కనుమరుగు కావడంతో ఉపాధి కోసం ప్రత్యామ్నాయ అవకాశాలు కల్పించాలని ఐటీడీఏ అధికారులను కోరుతున్నారు.





అటవీ ఉత్పత్తులు రావడం లేదు..



చెంచులు అటవీ ఉత్పత్తులు సేకరించడం పూర్తిగా తగ్గించారు. అటవీ ఉత్పత్తులు అంతరించిపోతున్నాయి. కుంకుడు కాయలు ముష్టి గింజలు, చింతపండు, మాత్రమే కొందరు సేకరిస్తున్నారు. ఉపాధి కల్పించ డానికి ప్రత్యామ్నాయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాం.

– సంతోష్, జీసీసీ మేనేజర్ మన్ననూరు.

రియల్ ఎస్టేట్ వ్యాపరిపై చర్య తీసుకోవాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న
- ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు
- ఏఓ చద్రశేఖర్‌కు వినతి



నవ తెలంగాణ-కందనూలు

రియల్ ఎస్టేట్ వ్యాపారిపై చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో చంద్రశేఖర్‌కి సమస్యలతో కూడిన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజినపల్లి మండలం నంది వడ్డేమాన్ గ్రామం ఆవులోని కుంట శికం భూమి సర్వేనెంబర్ 381లో నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమి అక్రమంగా వేముల శ్రీనివాసులు రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆక్రమించుకొని 30 సంవత్సరాల క్రితం బోర్లు వేసుకున్న రైతులయి దౌర్జన్యంగా బోర్లు గుంజుకోవడం జరిగింది కేఎల్ఐ కాల్వ ప్రభుత్వం డబ్బులు చెల్లించిన వేముల శ్రీనివాస్ అనే వ్యక్తి కాలువ దగ్గర ప్రజలు రాకపోకలు పోకుండా ఫినిషింగ్ ఏర్పాటు చేసి గేటు పెట్టాడని, అలా పెట్టడం వల్ల ప్రభుత్వ సొమ్ము ఆక్రమణకు గురి చేస్తున్నాడని నెల రోజుల నుండి పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కు గ్రామ దళితులు ఫిర్యాదు చేసిన పరిష్కారం కాకపోవడం చాలా దారుణమన్నారు. గత ప్రభుత్వంలో కాకతీయ మిషన్ కింద ఊట కుంట నిర్మాణం చేపట్టిన(ఆవులోని కుంట) చెరువును వేముల శ్రీనివాస్ ధ్వంసం చేసి చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకుంటే కేవీపీఎస్ తమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సమస్య పరిష్కారం అయ్యేంతవరకు తమ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి కుంట అలుగును నిర్మాణం వెంటనే చేపట్టాలని ఫినిషింగ్ కంచెను తీసివేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఎస్టీల రైతుల భూములు పేదరికం ఆసరా చేసుకొని వాళ్ళ భూములు గుంజుకోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వేముల శ్రీనివాసులు తన రాజకీయ పలుకుబడి చూసుకొని కొంతమంది రైతులను బెదిరిస్తున్నాడని అది సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీరస్వామి, సుదర్శన్, చిన్నకుర్మ శ్రీనివాస్, రత్నయ్య, సుబ్బయ్య శేఖర్, రమేష్, రాములు, కుమార్, బంగారయ్య శాంతయ్య లక్ష్మయ్య చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



గిరిజన కార్పొరేషన్ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ల నిర్వహణ

- జీసీసీ మేనేజర్ సంతోష్

నవతెలంగాణ-అచ్చంపేట

గిరిజన కార్పొరేషన్ సంస్థ ఆధ్వర్యంలో అచ్చంపేట నియోజకవర్గంలో పెట్రోల్ బంక్‌ల నిర్వహణకు అనుమతులు వచ్చినట్లు జీసీసీ మేనేజర్ సంతోష్ తెలిపారు. గురువారం ఆయన నవ తెలంగాణతో మాట్లాడారు. లింగాల మండల కేంద్రంలో, బల్మూరు మండలం కొండనాగుల, అచ్చంపేట మండలం సిద్ధాపూర్ మూడు చోట్ల హెచ్‌పీ పెట్రోల్ బంక్‌లు నిర్వహించేందుకు, స్థలం కేటాయింపు అనుమతులు వచ్చాయన్నారు. స్థానికంగా ఉన్న ఎరుకల చెంచు, లంబాడా నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించడానికి గిరిజన కార్పొరేషన్ సంస్థ కృషి చేస్తుందన్నారు.

ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం







నవ తెలంగాణ-కందనూలు

జిల్లా ఉప వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట్ దాస్, డాక్టర్ రవికుమార్ గురువారం జిల్లా ప్రభుత్వ హై స్కూల్ ఆవరణలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. జిల్లా ఉప వైద్యారోగ్య శాఖ సమావేశ మందిరంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయగా పలు విషయాలపై సూచనలు చేశారు. ఈ సంవత్సరం జనాభా దినోత్సవ థీమ్ ఏమనగా 'ఆరోగ్యకరమైన సమయం కాన్పుల మధ్య తల్లీబిడ్డల సంక్షేమం' అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ కృష్ణ మోహన్, నరసింహ డిప్యూటీ డెమో, మెడికల్ ఆఫీసర్ నారాయణస్వామి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఆర్.శ్రీనివాసులు, డీపీఓ రేనయ్య, శివకుమార్, పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి డాక్టర్ రోహిత్ కుమార్ ఆధ్వర్యంలో బస్టాండ్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజరులు, బాలాజీ సింగ్, భాగ్యమ్మ, జీ.వి.శ్రీనివాసులు, ఏఎన్ఎంలు నాగమణి, అనిత, పార్వతమ్మ, వినోద ఆశ వర్కర్లు రేణుక, దేవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకుని బిజినపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బిజినేపల్లి ఆరోగ్య సిబ్బందిచే ప్రపంచ దినోత్సవ ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ ఎం శివకుమార్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పెరుగుతున్న జనాభా నియంత్రణ కొరకు కుటుంబంలోని భార్య లేక భర్త తప్పనిసరిగా ఒక రకమైన కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలన్నారు. జనాభా పెరుగుదలతో సామాజిక అనర్థాలకు దారితీస్తుందని కుటుంబ ఖర్చులు విపరీతంగా పెరుగుతాయన్నారు. పరిమిత కుటుంబం సామాజిక వసతులకు అనుగుణంగా జీవిస్తుందని ఆరోగ్యంగా ఉండడానికి వ్యయా ఖర్చులు, కుటుంబ పోషణ ఖర్చులు వారి సంపాదనకు సరిపోతుందన్నారు. ఇంటింటా ఆశ ఆరోగ్య కార్యకర్తలు కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్, వై.శ్రీనివాసులు, కే.గంగ, మంగ, పి.మురళి గౌడ్, నువ్వే పెట్టు మంచి రామలింగమ్మ, బేబీ ఉమా, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-కందనూలు

విశ్రాంత ఉద్యోగులత సమస్యల పరిష్కారానికై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా కలెక్టర్ల ద్వారా సమస్యలతో కూడిన వినతి పత్రాలను జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావుకి అందజేశా రు. మొదటగా ఈ ప్రభుత్వం ప్రతి నెలా మొదటి తారీకునే పెన్షన్ ఇస్తున్నందువల్ల వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ తాము ఎదుర్కొంటున్న సమస్యలు నగదు రహిత వైద్య చికిత్స అందించే ఈహెచ్ఎస్ పథకం సక్రమంగా అమలుపరుస్తూ ఉద్యోగులు, పెన్షనర్లు, జర్నలిస్టులకు కార్పొరేట్ ఆస్పత్రులలో నగదు రహిత వైద్యం సత్వరమే అందించాలని కోరారు. మొదటి పెరివిజన్ కమిషన్ సిఫారసు మేరకు మూల వేతనంలో ఒక శాతం మినహాయించి ఈహెచ్ ఎస్ సేవలందించుటకు నగదు రహిత వైద్య చికిత్స అందించుట కు ఏర్పాటు చేయాలని కోరారు. కమిటే షన్ ద్వారా పొందిన మొత్తాన్ని 15 ఏండ్లలో రికవరీ చేస్తున్నారు. కానీ ప్రస్తుత వడ్డీ రేట్ల ప్రకారం 10ఏండ్ల 8నెలలు చెల్లిస్తే సరిపోతు న్నందున ఆ విధంగా మినహాయిం పును సరి చేయాలని కోరారు. ఈ విధానం ఇప్పటికే కేరళలో 12ఏండ్లకు కుదించి నందుకు మన రాష్ట్రంలో కూడా రికవరీని 12 ఏండ్లకు తగ్గించుటకు చర్యలు తీసుకోవా లని కోరారు. ఇవ్వాల్సిన డీఆర్‌లు 4 విడుదల చేసి ఏక మొత్తంలో చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. పెన్షనర్ల సమస్యలను పరిష్కరించుటకై ప్రభుత్వ ఉన్నత అధికారులతో సమావేశాలను ఏర్పరిచి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జే.రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి వెంకట్ శెట్టి, మండల శాఖల నుండి సురేందర్, బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, చెన్నయ్య జిల్లా సీనియర్ సిటిజన్స్ సంఘం అధ్యక్షులు వార్డెన్ చెన్నయ్య , తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం



నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాలకు 10ఏండ్లుగా తమ యొక్క సేవలందించినటు వంటి ఉపాధ్యాయులకు వీడ్కోలు పలుకుతూ నూతనంగా పాఠశాలకు తమ యొక్క సేవలందిం చడానికి వస్తున్నటువంటి ఉపాధ్యాయులకు స్వాగతం తెలుపుతూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బదిలీపై వెళ్తున్న టువంటి ఉపాధ్యాయులు అర్జున్ గౌడ్, నరసింహ, నారాయణ రెడ్డి, మధుసూదన శర్మ, శ్రీధర్, ప్రభా వతి, భాగ్యమ్మలకు శాలువాకప్పి సన్మానించారు. నూతనంగా వచ్చినటు వంటి ఉపాధ్యాయులు, హెచ్ఎం కురుమయ్య, పీడీ కుమార స్వామి, నాగయ్య, సుబ్బయ్య, కవిత బాయ్‌లను సన్మానానించారు. అనంతరం ఉపాధ్యాయులు అర్జున్ గౌడ్, నరసింహ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఈ పాఠశాలలో తమ యొక్క సేవలను అందించామని ఇప్పుడు పాఠశాలను వీడి బదిలీపై వెళుతున్నందుకు తమ బాధ చెప్పుకోలేనిదని, ఈ 10 సంవత్సరాల కాలంలో తమకు పాఠశాలలో మర్చిపోలేని సన్నివేశాలు ఉపాధ్యాయులతో, విద్యార్థులతో ఎంతో సత్సం బంధం ఉండేదని కానీ ప్రస్తుతం వీటన్నిటినీ వదులు కొని బదిలీపై వెళ్లడం చాలా బాధాకరమని బదిలీపై వెళ్లిన ఇక్కడున్నటువంటి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఎప్పటికీ తమ పిలుపులకు అందుబాటులోనే ఉంటామని తమవంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఏ సందర్భంలోనైనా తోడ్పాటు అందిస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, హైమావతి, కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు తగ్గించాలి



నవతెలంగాణ -ఊట్కూర్

ప్రభుత్వ ఉద్యోగుల పదవీవిరమణ వయస్సు తగ్గించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సీఎంఓ కు సామాజికి మాధ్యమం ఎక్స్ ద్వారా లేఖ పంపించినట్లు మండలంలోని బిజ్వర్ గ్రామానికి చెందిన నిరుద్యోగి హెచ్. నరసింహ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 58 నుంచి 61కి పెంచడంతో నిరుద్యోగులకు అన్యాయము జరుగుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు స్వయంగా మాకు అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయి 61 సంవత్సరాలు విధులు నిర్వహించలేమంటున్న విషయం ఆయన గుర్తు చేశారు. 61 ఏండ్లు పెంచడం వల్ల అటు వయస్సు పైబడిన ఉద్యోగులకు నిరుద్యోగులకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. అనేక సమస్యలకు పరిష్కారం చూపుతున్న సీఎం ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సుపై ప్రత్యేక కమిటీ వేసి 58ఏండ్లకు తగ్గించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.

విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచే బాధ్యత ఉపాధ్యాయులదే

- మండల నోడల్ అధికారి అనిల్ గౌడ్



నవతెలంగాణ- మక్తల్

విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచే బాధ్యత ఉపాధ్యాయులదేనని మండల నోడల్ అధికారి అనిల్ గౌడ్ అన్నారు. గురువారం మక్తల్ పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీ, పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు నారాయణ, మొహీనుద్దీన్ ప్రమోషన్ పై వెళ్తున్న ఉపాధ్యాయులు కుసుమ, రమేష్‌లను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అనిల్ గౌడ్ మాట్లాడుతూ ఏ పాఠశాలకు వెళ్లినా అక్కడి విద్యార్థుల శ్రేయస్సే ముఖ్యంగా పని చేయాలన్నారు. వారి జీవన నైపుణ్యాలను పెంపొందించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పనిలో సంతోషం ఇచ్చేది ఒక ఉపాధ్యాయ వృత్తి మాత్రమేనన్నారు. తమ భవిష్యత్‌ను తీర్చి దిద్దే ఉపాధ్యాయులను విద్యార్థులు ఏనాడు మరువలేరన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగార్జున, రాజగోపాల్, శంకరయ్య, ప్రహ్లాద్, నరసింహులు వెంకటయ్య, లక్ష్మి, హేమ కుమారి, అనురాధ, కృష్ణవేణి , లక్ష్మయ్య శ్రీనివాసులు, మీనా కుమారి, రిటైర్డ్ ఉపాధ్యాయిని అరుణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



నవతెలంగాణ- ఊట్కూర్

మండల కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్ విద్యార్థులకు గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది విద్యార్థుల ఎత్తు, బరువు పరిశీలించడంతో పాటు ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు.అనంతరం వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ భవాని,ఆరోగ్య విస్తరణాధికారి విజయకుమార్,పర్యవేక్షకులు నరసింహులు, మణిమాల,ఆరోగ్య కార్యకర్త శైలజ, ఆశా కార్యకర్తలు పుష్ప, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

మొహర్రంను ప్రశాంతంగా జరుపుకోవాలని : ఎస్సై



నవ తెలంగాణ - ఊట్కూర్

మొహరం పండుగను సమావేశంగా జరుపుకోవాలని ఇన్చార్జి ఎస్ఐ ఎండి నవీద్ అన్నారు గురువారంమధ్యాహ్నం ఉట్కూ ర్ పోలీస్ స్టేషన్ లో పీర్ల ఉత్సవ కమిటీ,ఆర్గనైజర్స్ తో ఇన్చార్జి ఎస్ఐ నవీద్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ పీర్ల ఊరేగింపు 16, 17వ తేదీన ఉన్నందున ఉత్సవ కమిటీ సభ్యులందరూ ముందుండి అనుకున్న సమయానికి పీర్ల ఊరేగింపు చేయాలని వారికి సూచించారు.పీర్ల ఊరేగింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని ఆర్గనైజర్స్ కి సూచించారు. అలాగే యువకులు సంయమానం పాటించేలా చూడాలని తెలిపారు.మొహరం పండుగ రోజు టౌన్‌లో పోలీస్ బందోబస్తు, పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ డైవర్షన్ చేయడం జరుగుతుందన్నారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు సామరస్యంగా కులమతాలకతీతంగా పండుగలు జరుపుకోవాలని ఆయన సూచించారు.

ఎమ్మెల్యేకు ఘన సన్మానం



నవతెలంగాణ -ఊట్కూర్

మండలం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని ఎంపీడీవో కార్యాలయ అధికారులు సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ధనంజయకుడు,సూపరింటెండెంట్ కొండన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట పట్టణంలోని పళ్ళ వీధి ఎంబి.చర్చి పక్కన కానుగ చెట్టుకు గుర్తు తెలియని వ్యక్తి ఉరివేసుకొని చనిపోయినట్లు నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి వ్యక్తి తాను ధరించిన లుంగినే కొంత భాగం చించి దానితోని ఉరివేసుకున్నట్టు ఉన్నది. ఇతని శరీరంపై నల్లటి మచ్చలు కలవు. ఇతని ఆహార్యాన్ని బట్టి ఇతను ముస్లిం వ్యక్తిలా కనిపిస్తున్నాడు. ఇతని చొక్కాపై టైలర్ మార్క్ శ్రీమాన్ కేసీఎం అని ఇంగ్లీషులో కలదు. ఈ వ్యక్తి శవాన్ని నారాయణపేట ప్రభుత్వ ఆస్పత్రి మార్చురిలో ఉంచామని ఎస్సై తెలిపారు. ఎవరైనా గుర్తుపట్టినట్లయితే అతని సంబంధికులు నారాయణపేట పట్టణ పోలీస్ స్టేషన్లో సంప్రదించగలరని కోరారు.

జిల్లా కోశాధికారిగా హరిప్రసాద్



నారాయణపేట : జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం నారాయణపేట జిల్లాకు కోశాధికారిగా నియమించబడిన హరిప్రసాద్ పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

6వ రోజుకు చేరిన అంగన్వాడీల రిలే దీక్షలు



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు ముందర తెలంగాణ అంగన్వాడీ టీచర్లు, హెల్పర్స్ సీఐటీయూ ఆధ్వర్యంలో రేలే దీక్షలు 6వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సీఐడీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.వెంకట్రామిరెడ్డి, బలరాం హాజరై మాట్లాడుతూ జీవో నెంబర్ 10ని రద్దు చేయాలని, అంగన్వాడీ టీచర్లకు 2 లక్షల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, అంగన్వాడీ ఆయలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ లక్ష రూపాయలు ఇవ్వాలని, వాలంటరీ రిటైర్మెంట్ స్కీం ఏర్పాటు చేయాలని, చివరి జీతంలో సగం ప్రతినెల పెన్షన్ ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ అన్నారు. గురువారం నిరాహార దీక్షలో నారాయణపేట జిల్లా మక్తల్ మండలం జక్లేర్ సెక్టార్ అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సాంకేతిక పద్ధతులను అవలంబించాలి : కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

వ్యవసాయంలో నూతన సాంకేతిక పద్ధతులను అవలంభించి అధిక దిగుబడులు పొందాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం వ్యవసాయ శాఖకు సంబంధించిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా చిన్నజట్రం గ్రామంలో శివరాజ్ అనే రైతు యొక్క క్షేత్రాన్ని సందర్శించి ఆయన సాగు చేస్తున్న వివిధ పంటల వివరాలు అడిగి తెలుసుకున్నారు, అందులో భాగంగా ప్రభుత్వం సబ్సిడీపై అందించిన జీలుగ (పచ్చిరొట్ట) పంటను పరిశీలించారు. అదేవిధంగా దాని వల్ల కలిగే ప్రయోజనాలను రైతులని అడిగి తెలుసుకున్నారు. తర్వాత అదే గ్రామ శివారులో అదే గ్రామ శివారులో పత్తి, కంది, మరియు పెసర పంటలను పరిశీలించి వాటి యొక్క వివరాలని జిల్లా వ్యవసాయధికారిని అడిగి తెలుసుకున్నారు. పత్తి, వరి కొనుగోలు కేంద్రాల పనితీరులు కూడా రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు. తర్వాత కలెక్టర్ ధన్వాడ మండలంలోని రామలింగేశ్వర ఎరువుల దుకాణంలో ఆకస్మికంగా తనకి నిర్వహించారు. ఈపాస్ మిషన్ ద్వారా ఎరువులు అమ్ముతున్నారా లేదా అన్న విషయాన్ని షాప్ యజమానితో, రైతులతో అడిగి తెలుసుకున్నారు. ఎరువుల దుకాణంలో రిజిస్టర్‌లు, స్టాక్ వివరాలు పరిశీలించారు. గోదాంలో ఉన్న సరుకు వివరాలు కలెక్టర్ పర్యటించి స్టాక్ వివరాలు స్వయంగా పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, మండల వ్యవసాయ అధికారులు శరత్ చంద్ర, శివకుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు సుధాకర్, సైమల్, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గర్వ పడేలా చదవాలి : కలెక్టర్



ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గర్వపడేలా విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతిలో ఎలా విద్యాబోధన చేస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదిలో ఈసారి 100 శాతం ఫలితాలు సాధించాలని ఆదేశించారు. జిల్లాలో ఎన్ని స్కీన్స్ వచ్చాయని అడగగా 320 స్కీన్స్ వచ్చాయని ప్రత్యేక అధికారి తెలిపారు. స్కీన్‌లో ఎన్ని లెసన్స్ ఉన్నాయి వాటిలో అర్థం కానివి ఏవైనా ఉన్నాయా అని విద్యార్థులను అడిగారు. ఎన్‌సీసీ సెలక్షన్ విధానం, విద్యార్థుల ఎంపిక గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో కలెక్టర్ హాజరై కాంప్లెక్స్ ఉద్దేశం గురించి అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఎన్ని స్కూల్ కాంప్లెక్స్ ఉన్నాయని అడిగారు. ఒకటి నుండి 5 తరగతి వరకు విద్యాబోధనలో తొలిమెట్టు కార్యక్రమం ఎలా నడుస్తుందని అడిగారు.ఈ కార్యక్రమంలో డి.ఈ.వో ఘని,ఎస్.వో శ్రీనివాస్ తహసీల్దార్, అధికారులు పాఠశాల హెడ్మాస్టర్ పాల్గొన్నారు.

మఖ్తల్ అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే

- మఖ్తల్ ప్రజల దశాబ్దాల కల సాకారం
- మఖ్తల్ అభివృద్ధి కోసం పాటు పడుదాం
- కోర్టు మంజూరుకు సహకరించిన సీఎంకి ధన్యవాదాలు



నవ తెలంగాణ - మక్తల్

మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మఖ్తల్ అభివృద్ధికోసం క్షణమైనా ఆలోచించ కుండా ప్రాణాలిచ్చేందుకు సైతం ఏమాత్రం వెనుకాడనని, మఖ్తల్ అభివృద్ధే తన అంతిమ లక్ష్యమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. దశాబ్దాల పాటు మఖ్తల్ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబాటుకు గురైందని, అభివృద్ధి చేస్తారనే నమ్మకంతో స్థానికుడైన తనను ఎమ్మెల్యేగా ఈ ప్రాంత ప్రజలు గెలిపించారని, ఇప్పటికే మక్తల్ ప్రజలు చాల వెనక పడ్డారు అభివృద్ధి పరంగా వెనకబడ్డారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా మఖ్తల్ అభివృద్ధి కోసం రోజుకు 18గంటలు కష్టపడుతున్నానని, జీవితాంతం ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి భరోసా ఇచ్చారు. మఖ్తల్ పట్టణవాసుల దశాబ్దాల కల అయిన కోర్టును మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గ వాసులందరి తరపున ధన్యవాదాలు చెబుతున్నట్టు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. మక్తల్ లో కోర్టు కోసం సీఎం రేవంత్ ను అడిగిన వారం రోజుల్లోనే అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ స్పెషల్ సిఎస్ దగ్గరకు వెళ్లి త్వరగా కోర్టు మంజూరు చేస్తూ జీవో విడుదల చేయడం సంతోషకరమని అన్నారు. కృష్ణ మండలంలోని సరిహద్దు గ్రామాల ప్రజలు కోర్టు కోసం నారాయణపేటకు వెళ్లి రావాలంటే 140 కిలోమీటర్ల పైగా ప్రయాణం చేయాల్సి ఉంటుందని... కోర్టు ఆవశ్యకతను సీఎంకు వివరించగానే మంజూరు చేశారని తెలిపారు.అతి త్వరలో కోర్టును ప్రారంభించుకు ందామని, దీంతోపాటు పశువుల సంత కోసం ఆరు ఎకరాల స్థలం, డిగ్రీ కళాశాల కోసం శాశ్వత భవనం ఇలా మఖ్తల్ నియోజవర్గంలో అత్యవసరమైన 28 పనులను క్రమ పద్ధతిలో పరిష్కరించుకుంటూ వెళ్దామని వాకిటి శ్రీహరి తెలిపారు. నర్వ అమరచింతలో ఇంటర్ కాలేజీల ఏర్పాటు తోపాటు ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సదుపాయాలు, నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని పీహెచ్ సీలలో వైద్యుల నియామకం, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల నియా మకంపై ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ప్రతినెలా క్రమం తప్పకుండా ఒకటో తారీఖున జీతాలు, పెన్షన్లు అందించడంతోపాటు పాఠ శాలలు ప్రారంభ మైన రోజునే పుస్తకాలు, యూనిఫాంలు అందించిన ఘనత రేవంత్ రెడ్డి సర్కారుకు మాత్రమే దక్కుతుందన్నారు. రాబోయే రోజుల్లో రుణమాఫీతో పాటు ఇతర అన్ని హామీలను అందిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో నేతలు బాలకృష్ణారెడ్డి, కట్టా సురేష్ గుప్తా, చంద్రకాంత్ గౌడ్, గణేష్ కుమార్, రవికుమార్, అయుబ్ ఖాన్, గోలపల్లి నారాయణ, తులసిరాజు, కట్టా వెంకటేశ్, బోయ వెంకటేశ్, శేఖర్ గౌడ్, ఫయాజ్, నూరుద్దీన్, లాలా, నాగరాజు, కావలి రాజేందర్, ఓబ్లేశ్, చందాపూర్ వెంకట్రాములు, గుంతలి రవి, కల్లూరి గోవర్ధన్, సురేందర్ గౌడ్, పాల్గొన్నారు.

రక్షణ చట్టాలపై విద్యార్థులకు అవగాహన : షీ-టీమ్ ఎస్సై



నవతెలంగాణ - నారాయణపేట

చదువుకునే వయసులో విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని నారాయణపేట షీ-టీం బృందం ఎస్సై సునీత తెలిపారు. జిల్లా కేంద్రంలోని నారాయణ హైస్కూల్లో గురువారం విద్యార్థిని, విద్యార్థులకు రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ-టీం ఎస్సై మాట్లాడుతూ షీ-టీం నిర్వహిస్తున్న విధుల గురించి, షీ-టీం వల్ల ఎలా రక్షణ పొందవచ్చనే అంశాల గురించి క్లుప్తంగా విద్యార్థులకు వివరించారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో ఆక్ట్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మరాదని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు సోషల్ మీడియాకు ఎంత దూరంగా ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుం దని, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని మహిళల భద్రత ముఖ్య బాధ్యతగా తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు. చదువుకునే వయసులో చెడు అలవాటులకు బానిసకారాదని సూచించారు.ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి పెట్టి బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురా వాలన్నారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటినుండి అప్రమత్తంగా ప్రమాదంగా ఉండాలన్నారు. చదువుకోవడం వల్ల భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని పిల్లలు ఇంట్లో చదువుకోవడానికి తల్లిదండ్రులు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులు అత్యవసర సమయంలో నారాయణపేట జిల్లా షీ-టీం సెల్ నెంబర్ 8712670398 కు సమాచారమివ్వాలని తెలిపారు. కార్యక్రమంలో షీ-టీం పోలీసులు బాలరాజు, సమీనా, చెన్నప్ప, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మక్తల్‌కు కోర్ట్ మంజూరు కావడం శుభపరిణామం

- బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వాకిటి ఆంజనేయులు ముదిరాజ్

నవతెలంగాణ-మక్తల్

మక్తల్ పట్టణానికి మున్సిఫ్ కోర్టు మంజూరు కావడం హర్షణీయమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వాకిటి ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. మక్తల్ పట్టణంలో గురువారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మక్తల్ ప్రాంతవాసులు ఎదురు చూసిన మున్సిఫ్ కోర్టు మంజూరు శుభ పరిణామంగా చెప్పొచ్చు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని కోర్టుకు తిరుగుతూ వచ్చారు. కోర్టు మక్తల్ పట్టణానికి దూరంగా ఉండటం వల్ల చాలా మంది ప్రజలకు ఇబ్బందిగా ఉండేది అంతేగాక కొందరు న్యాయం పొందడం కోసం కోర్టుకు వెళ్లాలంటే వెళ్లేవారు కాదు. ఇలా మక్తల్ పట్టణంలోనే కోర్టు మంజూరు కావడం వల్ల సామాన్య ప్రజలకు అందుబాటులో దగ్గరగా రావడం వల్ల ప్రజలకు అనేక రకాల మేలు జరుగుతుందన్నారు. బీఎస్పీ ఆధ్వర్యంలో ఎన్నో వినతి పత్రాలు సమర్పించిన తర్వాత గాని మంజూరు కాలేదన్నారు. ఏది ఏమైనప్పటికీ మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చొరవతో మున్సిపల్ కోర్టు మంజూరు చేయించడం చాలా మంచి విషయమన్నారు. ఈ సందర్భంగా వారికి బీఎస్పీ రాష్ట్ర శాఖ పక్షాన, మహాత్మ జ్యోతిరావు పూలే సంఘ పక్షాన అభినందించారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రధాన కార్యదర్శి ఈసారి శ్రావణ్ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు అన్యాయాలు జరిగిన కొందరు కోర్టుకు వెళ్లలేక పోయేవారని, ఈ రకంగా న్యాయం వాళ్లకు బహు దూరంగా ఉండేదని, అలాంటిది నేడు మక్తల్ పట్టణానికి కోర్టు మంజూరు కావడం వల్ల బహుజనులకు మంచి రోజులు వచ్చాయన్నారు. ఈ సమావేశంలో మహాత్మా జ్యోతి రావు పూలే సంఘం కార్యవర్గ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే



నవతెలంగాణ - ఊట్కూర్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం మండల మండల పరిషత్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సుభిక్ష పాలన అందిస్తున్నారన్నారు. పేదల అభ్యున్నతి కాంగ్రెస్‌తోనే సాధ్యమని, కాంగ్రెస్ ప్రజా పాలనలో రాజకీయాలకు అతీతంగా పేదలకు సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ధనంజ య గౌడ్, తహసీల్దార్ మమత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి, నాయకులు ఎల్కోటి నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి, నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మరికల్ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిచండమే కాంగ్రెస్‌ప్రభుత్వ లక్ష్యమని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో గురువారం తహసీల్దార్ సునీత ఆధ్వర్యంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. గత ప్రభుత్వాన్ని కన్నా మన ప్రభుత్వం మెరుగైన కరెంటు సరఫరా చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం తహసీల్దార్ సునీత, ఆర్ఐ శ్రీశైలం, సుధాకర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్, గోపాల్ రావు, రెవెన్యూ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు హరీష్, మండల అధ్యక్షుడు బి.వీరన్న, ఓబీసీ జిల్లా చైర్మన్ గొల్ల కృష్ణయ్య, కాటే కొండ ఆంజనేయులు, కట్టప్ప, కొప్పు నాగరాజు, యూత్ ఉపాధ్యక్షుడు కే.మహేష్, పెంట మీది రఘు, నాయకులు ఎర్ర దామోదర్ రెడ్డి, హనిమి రెడ్డి , బి.రామ్ రెడ్డి, పాల్గొన్నారు.



'భక్తి శ్రద్ధలతో మొహర్రం జరుపుకోవాలి'



నవ తెలంగాణ - నారాయణపేట

మొహరం ఉత్సవాలను ప్రజలంతా కలిసిమెలిసి భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని నారాయణపేట సీఐ శివశంకర్ తెలిపారు. గురువారం నారాయణపేట పోలీస్ స్టేషన్లో ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పీర్ల ఉత్సవ కమిటీ పెద్దలతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ శివ శంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మొహరం పండుగ సందర్భంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజలంతా కుల మతాల కతీతంగా ప్రశాంత వాతావరణంలో పండగను జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ పరమత సహనం పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు. పీర్ల ఊరేగింపు సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు జాగ్రత్తలు పాటించాలని, పీర్ల దగ్గరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఉత్సవ కమిటీ వాళ్లకు సూచించారు. పీర్ల చావడీల వద్ద, పీర్ల ఊరేగింపు సమయంలో నిర్వాహకులతో పాటు వాలంటీర్లను నియమించాలని సూచించారు. ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ డైవర్షన్ తో పాటు, పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సోషల్ మీడియాలో ఒక వర్గాన్ని కించపరుస్తూ వారికి వ్యతిరేకంగా పోస్టులు చేయరాదని అలాంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీర్ల ఉత్సవ కమిటీ పెద్దలు మహబూబ్ అలీ, జాసిన్ టైలర్, హుస్సేన్ లాటి పాల్గొన్నారు.

రోడ్డు వేశారు.. సైడ్‌లో మొరం మరిచారు

- టీవీవీ ఉమ్మడి జిల్లా సమన్వయకర్త మహేష్ గౌడ్



నవతెలంగాణ- ఊట్కూర్

మండల పరిధిలోని బిజ్వార్ గ్రామం నుంచి పాతపల్లి గ్రామం మీదుగా ధన్వాడ మండల కేంద్రానికి ఇటీవల రహదారుల మరమ్మతులో భాగంగా తారు వేసిన గుత్తేదారు రోడ్డు సైడ్‌కు మొరం వేయటం మరిచారని తెలంగాణ విద్యావంతుల వేదిక ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుత్తేదారు రహదారిని తారుగా మార్చి రహదారికి ఇరువైపులా మొరం వేయకపోవడం వల్ల కంకర మాయమై వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు ఇబ్బందిగా మారిందని దీంతో వాహనాలు అదుపు తప్పి పడి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే గుత్తేదారులు రహదారికి ఇరువైపులా మొరం వేసి చదును చేసి వాహనదారుల ఇబ్బందులు తొలగించాలన్నారు. లేకుంటే తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

గ్రూప్ -1 అభ్యర్థులకు శిక్షణ తరగతులు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గ్రూప్ -1 మెయిన్స్ పోటీ పరీక్షల కోసం మైనారిటీ అభ్యర్థులకు శిక్షణ తరగతులకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి ఎం. ప్రసాద్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన మైనారిటీస్ (ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బుద్ధులు, జైనులు, పార్శీలు) అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 19 లోగా తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్, మూడవ అంతస్తు, జామియా నిజామియ కాంప్లెక్స్, గన్ ఫౌండ్రి, హైదరాబాదులో సమర్పించాలని పేర్కొన్నారు. ఈ నెల 22 నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమవుతున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు.. 040-23236112 నెంబర్‌కు పని రోజులలో ఉదయం 10:30 గంటలకు నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించాలని కోరారు.

ఉన్నత విద్య స్కాలర్షిప్‌కు .. దరఖాస్తు చేసుకోండి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించే క్రైస్తవ మైనారిటీ విద్యార్థుల స్కాలర్షిప్ ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైనట్లు రాష్ట్ర క్రైస్తవ మైనారిటీ సంక్షేమ శాఖ చైర్మన్ దీపక్ జాన్ ఒక ప్రకటనలో తెలిపారు. తేదీ : 01-01-2024 నుంచి 31-07 -2024 వరకు అడ్మిషన్ పొందిన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఏదైనా పీ.జీ కోర్స్‌కు సంబంధించి https:// telanganaepass. cgg.gov.in వెబ్సైట్ నందు ఆగస్టు 7వ తేదీలోపు దరఖాస్తు చేసు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తు సమయంలో కుల, నివాస ధ్రువ పత్రాలు, ఎస్.ఎస్.సీ, ఇంటర్, డిగ్రీ మార్కుల జాబితా తదితర పత్రాలను అప్లోడ్ చేయాల్సి ఉంటుందనీ, వారి హార్డ్ కాపీలను జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ, కార్యాలయంకు ఆగస్టు 27 లోపు అందించాలని తెలిపారు. మిగితా వివరాల కోసం సెల్. 8099059007ను సంప్రదించాలని కోరారు.

విద్యాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే



నవతెలంగాణ - ధరూర్

విద్యాభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ధరూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఇటీవలే బదిలీ అయినా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సరస్వతి దేవి విగ్రహానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బదిలీ అయిన , ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులను శాలువా, మెమెంటో , జ్ఞాపికలతో ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బదిలీ అయిన ఉపాధ్యాయుల బదిలీపై ధరూర్ పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. పదవ తరగతి పూర్తయిన తర్వాత విద్యార్థి విద్యార్థులు ఇంటర్మీడియట్ చదువుకోవాలి అలాగే మీ ప్రాంతంలో త్వరలో డిగ్రీ కళాశాల తరగతులు కూడా ప్రారంభం జరుగుతున్నాయని, అదేవిధంగా విద్యార్థులు నర్సింగ్ వైపుగా వెళ్తే నర్సింగ్ కాలేజీ కూడా మన గద్వాల కొనసా గుతుందన్నారు. త్వరలోనే మెడికల్ కాలేజీ కూడా తరగతులు ప్రారంభం కాబోతున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల, అగ్రికల్చర్ కళాశాల వచ్చే విధంగా నా వంతు కృషి చేస్తానని అన్నారు. విద్యార్థులు చదువును మధ్యలో వదిలేయ రాదని సూచించారు. విద్యార్థులు చదువుకున్న పాఠశాలకు, ఉపాధ్యాయులకు , తల్లిద ండ్రులకు , గద్వాల ప్రాంతానికి , మీ గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు వచ్చే విధంగా కృషి చేసి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యేను పాఠశాల ఉపాధ్యాయులు శాలువా కప్పి, పుష్పగుచ్చం అందించి జ్ఞాపకతో ఘనంగా సత్కరించారు. అంతకు ముందు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ధరూర్ మండలలో జిల్లా పరిషత్ పాఠశా లలను అన్ని రకాల రంగులతో ఏర్పాటు చేశారన్నారు. గతంలో విద్యా ర్థులకు సైకిళ్ళు పంపిణీ చేశారని, టేబుల్స్, అన్ని రకాల పాఠశాలలోని కంప్యూ టర్స్, వదినకు కథలు మోడల్ పాఠశాలగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. యువతకు మంచి శిక్షణ అందించాలని స్టడీ సర్కిల్ ని ఏర్పాటు చేసి ఎంతో మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించారన్నారు. దశాబ్దాల కళ నర్సింగ్ కాలేజీ మెడికల్ కాలేజీ నేను కూడా ఎమ్మెల్యే మంజూరు చేయించి ఈ ప్రాంతంలోని విద్యార్థులు వైద్య రంగంలో అభివృద్ధి చెందే విధంగా మెడికల్ కాలేజ్ నర్సింగ్ కాలేజీ కూడా సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, డీ.ఆర్ విజయ్, డీ.వై రామన్న, దౌలన్న, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యాయులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాసు హనుమంతు నాయుడు



నవ తెలంగాణ - గట్టు

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం అని స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాసు హనుమంతు నాయుడు అన్నారు. గురువారం బీఆర్ఎస్ నాయకులు కేటీదొడ్డి మండలం కేంద్రాన్ని సందర్శించి బీఆర్ఎస్ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ అండగా ఉన్నాడు.. ధైర్యంగా ఉండాలని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. అభివృద్ధి జరగాలంటే గులాబీ జెండాతోనే సాధ్యం అని వారు అన్నారు. కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా కేసీఆర్ కి అండగా నిలబడుదాం అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి ఎంతసేపు ఉన్న ఎమ్మెల్యేలను రాబట్టుకోవాలనే అంశం తప్పా,రాష్ట్ర అభివృద్ధి పైన దృష్టి పెడుతలేరని అన్నారు. 7 నెలల లోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో విఫలమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, సీనియర్ నాయకులు అంగడి బసవరాజు, బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య, సీనియర్ బీఆర్ఎస్ యువజన నాయకులు మ్నోనేష్ మంద మల్లిఖార్జున్, రామకృష్ణ ముదిరాజ్, బొప్పల శ్రీనివాసులు, సత్యం, వీరేష్, నూరు పాష, నల్లారెడ్డి, టవర్ మగ్బుల్, బీఆర్ఎస్ వెంకటేష్, కంగారు తిమ్మప్ప, మ్యోహన్ గౌడు, తిమ్మప్ప గౌడు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేతోని పల్లి గ్రామంలో.. ప్రమాదవశాత్తు బాలుడు మృతి

మల్దకల్ : ప్రమాదవశాత్తు బాలుడు మృతి చెందిన ఘటన మండలంలోని నేతోనిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని నేతోని పల్లి గ్రామానికి చెందిన బోయ తిమ్మప్ప తండ్రి మునెప్ప(37) సంవత్సరాలు, కులము బోయ, వృత్తి వ్యవసాయము నేతువానిపల్లి గ్రామం మల్దకల్ మండలం. చిన్న కుమారుడు అగు అభిరామ్(6) గ్రామంలో ఒకటవ తరగతి చదువుతున్నాడు. తేది: 03.07.2024 న సాయంత్రం అందాజా 5.30 గంటల సమయంలో అభిరాం ఇంటి పక్కల గల పెద్ద తిమ్మప్ప ఇంటిదగ్గర ఆడుకుంటూ గోడ పైకి ఎక్కి ప్రమాదవశాత్తు కాలుజారి గోడ మీద నుంచి కింద పడ్డాడు. దీంతో బాలుడి తలకి ఎడమవైపు బలమైన గాయాలు కావడంతో అతను స్పృహ లేకుండా పడిపోయాడు. చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి 8.30 గంటలకు అభిరాం మృతి చెందాడు. హెడ్ కానిస్టేబుల్ గోపాల్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

గద్వాల జిల్లాను సందర్శించిన ట్రైనీ కలెక్టర్లు



జోగులాంబ గద్వాల : తెలంగాణ రాష్ట్రానికి కేటాయించబడిన 2023 బ్యాచ్ కు చెందిన ఐఏయస్ ట్రైనీ కలెక్టర్లు ఉమా హారతి - వికారాబాద్ జిల్లా, అజ్మీర సంకేత్ కుమార్ - నిజామాబాద్, గరిమ నరుల - నారాయణపేట, అభిగ్యాన్ మాల్వియా -ఆదిలాబాద్, అజయ్ యాదవ్ - కరీంనగర్, మృనాల్ శ్రేష్ట - ఖ మ్మం, మనోజ్ - సంగారెడ్డి లు గురు వారం జోగులాంబ గద్వాల జిల్లాను శిక్షణలో భాగంగా సందర్శించారు. జిల్లాకు చేరుకున్న ట్రైనీ కలెక్టర్లు ముందుగా జోగులాంబ అమ్మవారి ఆలయాన్ని సందర్శించుకున్నారు. అనంతరం నేరుగా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని కలెక్టర్ బీ.ఎం. సంతోష్‌ను కలిసి జిల్లాలో అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో చేనేత కార్మికులను కలిసి చేనేత మగ్గాలు, వస్త్రాల తయారీ విదా నాన్ని పరిశీలించారు. బట్టలు తయారీ చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. చేనేత వస్త్రాల దుకాణం సందర్శించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు చేనేత మరియు జౌలి శాఖ అధికారి గోవిందయ్యా, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను .. వెంటనే విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు పెండింగ్లో ఉన్న రూ. ఎనిమిది వేల కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)రాష్ట్ర సహాయ కార్యదర్శి డీ. కిరణ్ డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. గద్వాలలోని వైఎస్సార్ చౌరస్తా ఎదుట రాస్తారోకో నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా రూ.8వేల కోట్ల స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయకుండా ప్రభుత్వం విద్యార్థులను వేధించడం సరైంది కాదన్నారు. స్కాలర్షిప్ , ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో విడుదల చేయక పోవ డంతో విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో చదువును మధ్యలోనే ఆపివేస్తున్నారని, ప్రైవేట్ విద్యా సంస్థల యజ మానులు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సాకుగా చూపి విద్యార్థులకు సంబంధించిన ధ్రువ పత్రాలు అందజేయకుండా వేధిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రం లోని ప్రభుత్వ యూనివర్సిటీలలో చదువుతున్న విద్యార్థులకు ఉపకార వేతనాలు ఎప్పటికప్పుడు అందజేయకపోవడంతో కోర్సు పూర్తయిన తర్వాత విద్యార్థులకు తమ సొంత డబ్బులను చెల్లించి సర్టిఫికెట్లు తీసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం వివిధ కారణాలతో ధ్రువ పత్రల అవసరం ఉన్న యాజమాన్యాలు ఇవ్వడం లేదని, దీంతోవిద్యార్థులు అప్పులు చేసి తమ కుటుంబానికి సంబంధించిన ఆస్తులను అమ్మి యాజమాన్యలకు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిం ద న్నారు . కొంతమంది డబ్బులు చెల్లించలేక చదువును మధ్యలోనే ఆపివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జిల్లాలో కూడా బీసీ విద్యార్థులకు సంబంధించిన ఐదు కోట్ల 70 లక్షలు ఎస్సీ విద్యార్థులకు 48 లక్షలు స్కాలర్షిప్స్ , ఫీజు రీయింబర్స్ మెంట్‌లు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. విద్యార్థులకు సంబంధించిన స్కాలర్షిప్ , ఫీజు రీయింబర్స్ మెంట్‌ను విడుదల చేయకుండా ఉంటే చదువులు ఎలా కొనసా గిస్తారని ప్రశ్నించారు.విద్యాశాఖకు ప్రత్యేకమైన మంత్రి లేకపోవడంతో విద్యా రంగ సమస్యలు ముఖ్య మంత్రి దృష్టికి వెళ్లడం లేదని, తక్షణమే విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో విద్యార్థులు తిరుమలేష్, వీ. శివ, టీ. పవన్ కుమార్ , చరణ్,ఎస్.గణేష్ ,చంద్రకాంత్ ,జాన్ , శ్యామ్ పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో .. సౌకర్యాలు కరువు

- మరుగుదొడ్లు , మూత్రశాలలు, గదుల కొరత , నీటి వసతులు లేవు
- పట్టించుకోని అధికారులు , పాలకులు
- ఇబ్బందుల్లో విద్యార్థులు
- ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు



నవతెలంగాణ - ఉండవల్లి

మండలంలో అసౌకర్యాల మధ్య ప్రైవేటు పాఠశాలలు కొనసాగుతున్నాయి. ఒకరిని చూసి ఒకరు నేనేమీ తక్కువ అన్నట్లుగా పోటా పోటీగా ప్రైవేటు పాఠశాలలు నడుస్తున్నాయి. ప్రైవేటు పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, నీటి వసతులు, గదులు, అనుభవం లేని అధ్యాపకులతో పాఠశాలలు కొనసాగిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు లేకపోలేదు. పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రైవేటు పాఠశాలల పనితీరు ఆడింది ఆట పాడిందే పాటగా మారిందని విద్యావంతులు పేర్కొంటున్నారు. ఉండవల్లి మండలంలోని వైష్ణవి ప్రయాగ కృష్ణవేణి , విశ్వశాంతి కొన్ని పాఠశాలలు పోటాపోటీగా కొనసాగుతున్నాయి. హాస్టళ్లకు అనుమతి లేకుండా అధిక ఫీజులు వసూలు చేసి నోట్‌పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు , పెన్నులు, పెన్సిళ్లు దుస్తులు, బూట్ల పేరుతో లక్షలు ఫీజులు వసూలు చేస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రయివేటు పాఠశాలలో ఎల్కేజీ, యూకేజీకే వేలల్లో ఫీజులు వసూలు చేస్తున్న పరిస్థితి. ఇష్టమైతే అడ్మీషన్ తీసుకో.. లేకుంటే లేదని చెప్పడంతో పిల్లల చదువు కోసం ఎన్ని డబ్బులైనా ఖర్చు పెట్టే పరిస్థితి తల్లిదండ్రుల్లో నెలకొంది. ప్రైవేటు పాఠశాలలోనూ అర్హత లేని అధ్యాపకులు , కాలేజీ, డిగ్రీ వరకు ఒకే ఉపాధ్యాయుడితో పదో తరగతి నుంచి అన్ని క్లాసులు బోధిస్తూ పాఠాలు బోధించే దుస్థితి. డిగ్రీ వరకు బోధించడానికి అర్హతలు అవ సరం లేకున్నా సరేఅనుభవం ఉంటే చాలనే రీతిలో ప్రయివేటు పాఠశాలలో బోధన కొనసాగిస్తున్నట్లు సమాచారం.

మూత్రశాలలు, మరుగుదొడ్లు కరువు..

ప్రయివేటు పాఠశాలల యజమాన్యాలు అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నా విద్యార్థులకు వసతులు, మరుగుదొడ్లు , మూత్రశాలలు, నీటి వసతులు, గదుల ఏర్పాటులో పూర్తిగ విఫలమ వుతున్నారనే విమర్శలు లేకపోలేదు. ఒక ప్రైవేటు పాఠశాలలోనూ దాదాపు1000 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు.

పాఠశాలల్లోనే హాస్టళ్ల ఏర్పాటు..

ప్రైవేటు పాఠశాలల్లో హాస్టల్ ఏర్పాటు చేసుకొని ఫీజులు దోపిడీకి పాల్పడుతున్నారు. ఫస్ట్ క్లాస్ నుంచి పదో తరగతి వరకు ఒక పిల్లవాడికి హాస్టల్ ఫీజు రూ. 70వేల నుంచి రూ.80వేల దాకా ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ప్రయాగ ఎక్సెంట్ పాఠశాలలో. సీబీఎస్ బోధనలతో నిలువు దోపిడీ చేస్తున్నారు. ప్రైవేటు యజమాన్యం హైదరాబాదులో ఉద్యోగం చేసుకుంటూ.. నిర్వాణ బాధ్యత అంతా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి ఏమి తెలియనట్లుగా వ్యవహరిస్తుండడం గమనార్హం. అదనంగా వసూళ్లు. ప్రైవేట్ కాలేజీలోనూ స్కూళ్ల లోనూ ఫంక్షన్ల పేరుతో అదనంగా వసూలు చేసు కుని సొమ్ము చేసుకుంటున్న పరిస్థితి. ఆటల పో టీలు ఫంక్షన్లు ప్రత్యేక బహుమతుల పేర్లతో ప్రైవేటు యాజమాన్యాలు పిల్లల తల్లిదండ్రుల నుంచి వసూలు చేసి కార్య క్రమాలు చేపట్టడంతో పాటు పుస్తకాలు, దుస్తులు, బూట్లు , టై , బెల్టులను విక్రయించి డబ్బులు వసూలు చేస్తున్నట్లు విద్యార్థుల తల్లిదం డ్రులు పేర్కొంటున్నారు. ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు కాలం చెల్లిన బస్సులకు సరైన అద్దాలు, సీట్లు ఓవర్ లోడ్ పిల్లలతో ప్రయాణిస్తున్న సందర్భాలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రైవేటు పాఠశాలల్లో నెలకొన్న సమస్యలతో పాటు ఫీజుల నియంత్రణకు తగుచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



ఇన్‌చార్జీ ఎంఈఓ వివరణ..

ప్రైవేట్ పాఠశాల సమస్య తమ దృష్టికి రాలేదు.ప్రైవేట్ పాఠశాలలు అన్ని అనుమతులతోనే నడుస్తున్నాయని, పాఠశాల సమస్యలపై తమ దృష్టికి రాలేదని ఇన్‌చార్జీ మండల విద్యాధికారి శివప్రసాద్ తెలిపారు. ప్రైవేటు పాఠశాలలోని సమస్యలు ఉంటే ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

రాబోయే రోజులు బీఆర్ఎస్‌వే..

- జిల్లా సమన్వయ కర్త డాక్టర్ ఆంజనేయ గౌడ్



నవతెలంగాణ - ధరూర్

రాబోవు రోజులు బీఆర్ఎస్ వేనని.. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని జిల్లా సమన్వయ కర్త శాట్స్ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. గురువారం దరూర్,కేటిదొడ్డి మండలల్లో పర్యటించి కార్యకర్తలను కలిశారు. మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలతో ఆత్మీయ కలయికలు, సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నడిగడ్డలో బీఆర్ఎస్ ప్రభంజనాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు హన్మంతు నాయుడు, సీనియర్ నాయకుడు నాగర్ దొడ్డి వెంకట్ రాములు,అంగడి బస్వరాజు,టీఆర్ఎస్ వెంకటేష్, టవర్ మగ్బుల్, నూర్ పాష,బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు కుర్వ పల్లయ్య, బీఆర్ఎస్ సీనియర్ యువజన నాయకులు, మోనేష్ మందా మల్లి, పవన్ సాగర్, బొమ్మల రామకృష్ణ, బొప్పల శ్రీ నివాసులు, మ్యోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిపై జరిగిన అత్యాచారానికి ఖండన



నవ తెలంగాణ గట్టు/ ధరూర్

గత రెండు రోజుల క్రితం నంద్యాల జిల్లా పగిడాల గ్రామం మండలం ముచ్చుమర్రి గ్రామంలో 8 ఏళ్ల చిన్నారి పై జరిగినటువంటి అత్యాచారం సభ్య సమాజం తలదించుకునేలా చేసిందని సర్పంచ్‌ల సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు హనుమంతు నాయుడు అన్నారు. గురువారం గట్టు మండలంలోని బలిగెరలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో జరిగిన అనేక సంఘటనలతో పోలిస్తే చిన్నారి అత్యాచారం చేసినటువంటి బాలురు కూడా మైనర్లు కావటం సమాజం ఆశ్చర్యపోయేలా చేసిందని పేర్కొన్నారు. అత్యంత వెనుకబడిన సామాజిక వర్గమైనవాల్మీకి బోయ కులానికి చెందిన వాల్మీకి బిడ్డపై జరిగిన అత్యాచారాన్ని రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉందని , ఈ చర్య పట్ల కేవలం ఒక కులం ఒక మతం అనే కాకుండా ప్రతి సామాజిక వర్గం స్పందించి మైనర్ బాలురుపై చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి తగిన న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ కళాకారుడు రేలారే ప్రసాద్ ,బోయ సత్యం ,పులికల్ రామాంజనేయులు, బొప్పల శ్రీనివాస్ , నూర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి..

కే.టీ.దొడ్డి మండలం వాల్మీకి యూత్ అధ్యక్షులు నందిన్నె నాగేష్ మాట్లాడుతూ, నంద్యాల జిల్లా, పగిడాల మండలం, ముచ్చుమర్రి గ్రామానికి చెందిన మైనర్ బాలిక పార్క్ లో ఆడుకుంటుండగా అదే గ్రామానికి చెందిన ముగ్గురు మైనర్‌లు మాయమాటలు చెప్పి పాపను ఎత్తుకెళ్లి అత్యాచారం చేసి చంపేసి కాలువలో పడేయటం దారుణమని అన్నారు. తక్షణమే అధికారులు చర్యలు తీసుకొని నిందితులను శిక్షించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలవాలని కోరారు.



సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల/ధరూర్

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ధరూర్ మండల వివిధ గ్రామాలలో సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. గద్వాల పట్టణానికి చెందిన 11 మంది లబ్ధిదారులకు రూ.2,51000 మంజూరైనది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి,డి.ఆర్ విజయ్, విజయ్ భాస్కర్ రెడ్డి, శివారెడ్డి, వీరన్న గౌడ్, ఆంజనేయులు, వీరారెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. బజారన్నకు రూ. 22500లు, సయ్యద్ భాషకు రూ. 45000లు, రాజు కు రూ.5500లు, పెద్ద దేవాన్న రూ.12000లు, కటిక షఫీ కి రూ. 16500 లు, శ్రీనివాసులుకు రూ.21000లు, లక్ష్మి కి రూ.42000లు, పద్మమ్మ కి రూ.19500లు, వెంకటేశ్వరికి రూ. 45000లు, లక్ష్మీకి రూ.13500లు, సత్యన్నకు రూ.8500లుచెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, డీ.ఆర్ విజయ్, విజయ్ భాస్కర్ రెడ్డి, శివారెడ్డి, వీరన్న గౌడ్, ఆంజనేయులు, వీరారెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఘన సన్మానం



నవతెలంగాణ - ధరూర్

ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ చేరిన సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని వివిధ గ్రామాలు, గద్వాల టౌన్ పట్టణం నాయకులు, కార్యకర్తలు శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, వైస్ చైర్మన్ బాబర్ , కౌన్సిలర్ మురళి, నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు మాజీ ఎంపీపీలు విజయ్ ప్రతాప్ గౌడ్ , మాజీ ఛైర్మన్ జి.వేణుగోపాల, నాయకులు శ్రీనివాస్ రెడ్డి , డి ఆర్ విజయ్, కురుమన్న , భగీరథ వంశీ, రామాంజనేయులు, లక్ష్మన్న దౌలన్న, రంజాత్, వీర రెడ్డి , తిమ్మప్ప, కృష్ణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

మల్దకల్: మండలంలోని దాసరిపల్లె ప్రాథమిక పాఠశాలలో గత 12సంవత్సరాలుగా ఉపాధ్యాయుడిగా సేవలు అందించి బదిలీపై వెళ్లిన నాగరాజును పాఠశాల హెడ్మాస్టర్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు సమాజాన్ని మార్చడానికి ఒక బలమైన ఆయుధమని పలువులు కొనియాడారు. నాగరాజు విద్యార్థులకు దిక్సూచీలా ఉంటూ అంకితభావంతో పనిచేయడం, గురుకుల కోచింగ్ ఇస్తూ వివిధ పరీక్షలకు సలహాలు, సూచనలు చేస్తూ సృజనాత్మక అంశాల పట్ల ఎంతో ఓపికతో బోధనా చేశారనీ ప్రశంసించారు. పాఠశాల అభ్యున్నతికి, విద్యార్థుల ఉన్నతికి విశేషంగా కృషి చేసిన ఉపాధ్యాయుడి సేవలు కోల్పవడం తీరని లోటు అని అన్నారు. బదిలీపై వెళ్లిన సెక్రటరీ ఆంజనేయులు కూడా సన్మానించారు. తర్వాత ఉపాధ్యాయుడిని పూలమాల, శాలువా, మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ వెంకట్రాములు, ఉపాధ్యాయులు శ్రీకాంత్ ,పులిపాటి లక్ష్మన్న,మాజీ సర్పంచ్ భరత్ రెడ్డి, ఎంపీటీసీ వెంకటన్న, అవని వీరేష్, ఇద్దుం గోవింద్, చైర్మన్ సవారప్ప, రాముడు, సత్యరెడ్డి, కొండారెడ్డి, అంగనవాడి టీచర్లు వరలక్ష్మి, హనుమంతమ్మ, కుమ్మరి గోవింద్, కొండమ్మ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

